



## విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్ 23

మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 24, జూన్ 2025 | 16 పేజీలు


గత సంవత్సర కాలంగా విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. పాఠశాలల భవనాల నిర్మాణం ఉపాధ్యాయుల కొరత తీర్చటం, సౌకర్యాలు కల్పించడం, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయటము, బడిబాట ద్వారా విద్యార్థుల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవటం, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి నాణ్యమైన విద్యా బోధన చేసేలా చర్యలు చేపట్టడం తదితర కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. పాఠశాలల పర్యవేక్షణ గాను మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు లేకపోవడంతో గత సంవత్సరము పదోన్నతులు ఇచ్చి ఒక్కొక్క మండలానికి ఒక ఎంఈఓ ను నియమించారు. మండల పరిధిలో సిఆర్పిలు కూడా ఉన్నారు. ఎంఈఓ ఆధ్వర్యంలో సి ఆర్ పి లు కూడా పాఠశాలల నివేదికలు ఎప్పటికప్పుడు తెప్పించుకొని ఉన్నత అధికారులకు పంపుతున్నారు. ఎంఈఓ లు పాఠశాలలను తనిఖీలు చేస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాలల అభివృద్ధికి సూచనలు సలహాలు ఇస్తున్నారు. తనిఖీల సందర్భంగా ఎంఈఓ లు ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచిస్తున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

- తనిఖీలపై ఉపాధ్యాయుల పెదవి విరుపు
- పైరవీలకు తావివ్వనున్న విద్యాశాఖ నిర్ణయం
- ఉపాధ్యాయుల తనిఖీలు సరి కాదంటున్న సంఘాల నేతలు
- ఉత్తర్వులు ఉపసంహరించుకోక పోతే ఉద్యమిస్తామంటున్న సంఘాల నాయకులు

# దుమారం రేపుతున్న.. ఉత్తర్వులు





విద్యార్థుల్లో ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల వైపు చూసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరము జూన్ 6 నుంచి 19 వరకు నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పాఠశాలలపై పర్యవేక్షణ మరింత పటిష్టంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వము పాఠశాలల పర్యవేక్షణకు సీనియర్ టీచర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఎస్జిటిలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లను నియమించి పాఠశాలలను తనిఖీ చేసేలా ఉత్తర్వులు విద్యాశాఖ ఉన్నత అధికారులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఉపాధ్యాయ వర్గాల్లో దుమారం లేపుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. తనిఖీల బాధ్యతగా ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించిన నేపథ్యంలో విద్యార్థులకు బోధన చేసేది

2 లో..

## మహిళల శక్తివంతీకరణ దేశాభివృద్ధికి నాంది

**కలెక్టర్ ఎం. హనుమంతరావు**

భువనగిరి, జూన్ 23 ప్రభాతవార్త :

జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన మహిళా సంఘాల సభ్యుల, లీడర్ల శక్తివంతీకరణకు తోడ్పడే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ మాడ్యూల్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన శిక్షణ



5వ పేజీలో..



# పెట్టుబడి సాయంలో.. కోతలు

- రైతులకు మొండి చెయ్యి చూపుతున్న సర్కార్
- భరోసానివ్వని పాలకులపై అన్నదాల ఆగ్రహం
- సాయం అందకుండా సాగు చేసేదెలానని ప్రశ్నిస్తున్న రైతులు
- తప్పని భరోసా కష్టాలు

**వానకాలం ఎగ్గొట్టి.. యాసంగి సీజన్‌లో దిగ్గొట్టి**

భువనగిరి– ప్రభాతవార్త

రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్న ప్రభుత్వం మాటలు కోతలుగానే మారుతున్నాయి. గత ఏడాది వానాకాలం సీజన్లో పూర్తి స్థాయిలో భరోసా నిధులను అందివ్వకుండా



8వ పేజీలో..

## పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నల్గొండ టౌన్ జూన్ 23, ప్రభాతవార్త:

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి

# పెట్టుబడి సాయంలో కోతలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎగ్గొట్టి యాసంగి సీజన్‌ల్లో సగం మంది రైతులకు సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన తీరు పట్ల వ్యవసాయ రైతాంగం నుంచి తీవ్ర అసంతృప్తి, ఆక్రోషణ, ఆవేధనలు వ్యక్తమౌతూనవ్నాయి. అసలే ప్రతికూల వాతావరణ మధ్య ఆరుగాలం చెమటోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానకిఇ బక్కచిక్కిన బక్క రైతులు ప్రతి సీజన్‌లో పడే వ్యధలు అన్నీ ఇన్ని కావు. అనేక సమస్యల లోగిళ్ల నడుమ కంటికి రెప్పలా కాపాడుకుని మార్కెట్‌కు ధాన్యాన్ని తెచ్చి గిట్టుబాటు ధర పొందడానికి నిలువు దోపిడి గురౌతున్న అన్నదాలకు బాసటగా నిల్వాల్సిన అధిక యంత్రాంగం సైతం ఆశించిన స్థాయిలో అండగా నిలవడం లేదన్న విమర్శలు లేకపోలేదు. ఇదిలా ఉంటే ఎన్నికలకు ముందు రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రూ.15 వేలకు పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చకుండానే రూ.12 వేలకు కుదించి చేతులు దులుపుకుంది. కనీసం ఆ మొత్తాన్ని అయినా పూర్తి శాతం ఇవ్వకుండా కోతలు పెడుతూ రూ.వందల కోట్ల ప్రభుత్వం ఎగనామా పెడుతుందని అన్నదాతల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. తమది రైతు పక్షపాత ప్రబుత్వమని, దొరికిన వేదికలపై గర్వంగా ప్రకటించుకునే పాలకులు అచరణలో మాత్రం వైఫల్యం చెందుతున్నారన్న సర్వత్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21.51 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా 11,56800 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉన్నట్లు అదికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో నల్లగొండ జిల్లాలో ఐదు లక్షల 65 వేల 788 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉండగా అదే సూర్యాపేట జిల్లాలో 3,06760 మంది రైతులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 284250 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉన్నారు. వీరందరికి ప్రతి సీజన్‌లో రైతు భరోసా కింద ఎకరాకు 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఇదిలా ఉంటే గత యాసంగి సీజన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 117944 మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కావాల్సి ఉంది. పెండింగ్‌లో ఉన్న భరోసా నిధులపై సంబంధిత అదికారులు స్పష్టత నివ్వకుండా చేతులెత్తేస్తుందనడంలో ప్రభుత్వం బకాయి నిధులను ఎగనామం పెట్టిందని భావన బాదిత రైతు కుటుంబాల్లో వ్యక్తమౌతుంది. రైతు భరోసా పేరిట రైతులకు ఆర్థిక భద్రత కల్పించాలన్న సంకల్పంతో ప్రారంబించిన పథకం ఇప్పుడు రైతుల ఆశలను విచ్ఛిన్నం చేస్తోందనే వాస్తవం వెలుగులోకి వస్తోంది. ముఖ్యంగా వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది అన్న ప్రకటనలు వెలువడుతున్నా రైతుల ఖాతాల్లో మాత్రం నిధులు సరైన జమ జరగక, పెండింగ్ పరిస్థితి తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. వానాకాలం 2024 సీజన్ కోసం రైతు భరోసా సాయం మొత్తం ఎగనామం పెట్టినట్లు గ్రామ స్థాయిలో స్పష్టమౌతుంది. యాసంగి సీజన్‌లో కొంత మంది రైతుల ఖాతాల్లో నిధులను జమ చేసి, మిగతా రైతుల ఖాతాల్లో డబ్బులు వేయకుండానే ప్రభుత్వం చేతులు దులుపుకున్నట్లుగా కనిపిస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది ఎకరాల భూములకు సంబందించి రైతు భరోసా నిధులు పెండింగ్‌లో ఉండగా, అదికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వం ప్రకటనల ప్రకారం ప్రతి గుంట సాగు భూమికి నిధులు వస్తాయని చెప్పినా, క్షేత్ర స్థాయిలో రైతులు మాత్రం అర్ధ సాయమే పొందుతున్నారు. ఉదాహరణకు ఒక రైతుకు 4 ఎకరాల భూమి ఉండగా, కేవలం 2.5 ఎకరాలకే నిధులు జమ కావడం, మిగతా భూమికి డబ్బులు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే అధికారులు సమాదానం ఇవ్వలేకపోతున్నారు. రైతులు పాస్ పుస్తకాలతో పట్టాల ఆధారంగా నిధులు వస్తాయని భావించినా వ్యవస్థపరమైన లోపాల కారణంగా నిధులపై కోతలు విధిస్తున్న తీరు తీవ్ర ఆగ్రహానికి గురౌతుంది. ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందుతుందని ప్రభుత్వం చెబుతున్నా, గ్రామ స్థాయిలో అధికారుల వైఖరి, డేటా లోపాలు, భూలోక ప్రమాణాల అపరిపక్వత వల్ల రైతులు నష్టపోతున్నారు. నిధుల విడుదలలో పారదర్శకత లేకపోవడం, సమయానికి వివరాలు తెలియకపోవడం రైతులను నివ్చలులను చేస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతులు తమను తాము మోసపోయినవారిగా భావిస్తున్నారు. సీజన్ మొదలై పోయినప్పటికీ పూర్తి సాయం రాకపోవడంతో పంటలపై పెట్టుబడి పెట్టే పరిస్థితి గందరగోళంగా ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత యాసంగి సీజన్‌లో 281464 మంది రైతులకు చెందిన ఆరు లక్షల 669 మంది రైతులకు సంబందించిన భూములకు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిదులు చెల్లించాలని అందుకుగాను ప్రభుత్వం నుంచి 363.39 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉంటుందని ప్రభుత్వానికి నివేధికల రూపంగా సంబంధిత అదికారులు చేరవేస్తే క్షేత్ర స్థాయిలో మాత్రం కేవలం 188526 రైతులకు మాత్రమే 174.11 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. సుమారుగా మరో రూ.150 కోట్ల నిధులను ఎగవేసినట్లే కనిపిస్తుంది. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నెలకొంది. వాస్తవంగా గత యాసంగి సీజన్‌లో జిల్లాలో సుమారుగా 56 వేల 474 మంది రైతులకు నల్లగొండ జిల్లాలో 37వేల మంది రైతులకు, సూర్యాపేట జిల్లాలో సుమారుగా 26 వేల 439 మంది రైతులకు రైతు భరోసా నిధులు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల ఐదు నుంచి ప్రారంభించిన రైతు భరోసా నిధుల చెల్లింపుల్లో అనేక కోతలే కొట్టోచ్చినట్లు కనిపిస్తుండటంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

### ప్రతి ఖరీఫ్, యాసంగి పంట సీజన్ల వారీగతా పంపినీ చేసిన నిధుల వివరాలు

2018 ఖరీఫ్‌లో 171882 మంది రైతులకు రూ.203.42 కోట్లు

2018 యాసంగిలో 163289 మంది రైతులకు రూ.198.87 కోట్లు

2019 ఖరీఫ్‌లో 172462 మంది రైతులకు రూ.216.93 కోట్లు

2019 యాసంగిలో 139191 మంది రైతులకు రూ.153.85 కోట్లు

2020 ఖరీఫ్‌లో 203509 మంది రైతులకు రూ.285.44 కోట్లు

2020 యాసంగిలో 209662 మంది రైతులకు రూ.289.17 కోట్లు

2021 ఖరీఫ్‌లో 214671 మంది రైతులకు రూ.287.88 కోట్లు

2021 యాసంగిలో 225112 మంది రైతులకు రూ.291.97 కోట్లు

2022 ఖరీఫ్‌లో 233461 మంది రైతులకు రూ.293.10 కోట్లు

2022 యాసంగిలో 229938 మంది రైతులకు రూ.287.50 కోట్లు

2023 ఖరీఫ్‌లో 244982 మంది రైతులకు రూ.294.41 కోట్లు

2023 యాసంగిలో 248536 మంది రైతులకు రూ.293.68 కోట్లు

2024 యాసంగిలో 188526 మంది రైతులకు రూ.174.11 కోట్ల నిధులు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి.



# మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శించాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమేషంలో మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఎక్కడ వాన నీరు, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా నీరునిల్వ ఉంటే జెసిబి ని ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి మండలంలోని అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని, ముఖ్యంగా పాఠశాల ఆవరణలో ముళ్ళ పొదలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని, విద్యార్థులు విష పురుగులు,క్రిమి కీటకా బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ,మూసీ పరీవాహక ప్రాంతంలో విష పురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని, అందువల్ల అక్కడ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు వృధాగా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లయితే గుర్తించి వాటివల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా కూలగొట్టాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ "స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ 2025" గోడపత్రికను ఆవిష్కరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పై జిల్లాలోని ప్రజలు అందరికీ అవగాహన కల్పించాలని ,స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరూ పయనించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలతోపాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తదితర అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కరిస్తే లబ్ధిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. కాగా ఈ సోమవారం ప్రజావాణిలో మొత్తం 129 దరఖాస్తులు రాగా, అందులో జిల్లా అధికారులకు 57, రెవెన్యూ శాఖకు సంబంధించి 72 దరఖాస్తులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్ పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాస రావు, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు , ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# దుమారం రేపుతున్న ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందని తద్వారా విద్యార్థులకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు లేక నష్టపోయే ప్రమాదం ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైరవీలకు తావిచ్చినట్లు అవుతుం దని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం పై ఉపాధ్యాయులు, సంఘాల నేతలు పెదవి విరుస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలల పర్యవేక్షణకు బయలుదేరితే బడుల్లో పాఠాలు చెప్పేది ఎవరని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఒక ఎంఈఓ కు మూడు నుంచి నాలుగు మండలాల బాధ్యతలను అప్పగించారు. పర్యవేక్షణ ఇబ్బందిగా మారింది. అప్పుడే సీనియర్ ఉపాధ్యాయులకు తనిఖీ చేసే బాధ్యతలు అప్పగించలేదు. ప్రస్తుతము ప్రధానోపాధ్యాయుల కు పదోన్నతులు ఇచ్చి ఎంఈఓ గా మండలానికి ఒకరిని నియమించారు. దీంతో ఇబ్బందులు తొలిగాయి. ఎంఈఓ ల పరిధిలో సి ఆర్ పి లు కూడా ఉండి పాఠశాలలను సందర్శిస్తూ ఉన్నత అధికారులు అడిగిన నివేదికలను ఎప్పటికప్పుడు ఎంఈఓ ల ద్వారా పంపిస్తున్నారు. నేపథ్యంలో తనిఖీల బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగిం చడము సమంజసం కాదని ప్రశ్నిస్తు న్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు వివాదాస్పదమవుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నందున సదరు పాఠశాలల ఉపాధ్యాయులకు తనిఖీల బాధ్యతలు అప్పగించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుం టుంది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాత్రమే ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. 10 సంవత్సరాలు అనుభవం కలిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్జీటీలు రోజు రెండు పాఠశాలలను తనిఖీ చేసి నివేదికలను విద్యాశాఖ అధికారులకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పది సంవత్సరాల సర్వీసు ఉన్న స్కూల్ అసిస్టెంట్స్ కూడా రోజు రెండు పాఠశాలలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. వీరు మూడు మాసాల్లో 50 పాఠశాలలను తనిఖీ చేసి నివేదికలు పంపాల్సి ఉంటుంది. ఉత్తర్వుల్లో ఈ అంశాలను స్పష్టంగా పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడి కేడర్ కంటే స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ కేడర్ తక్కువ అని తెలిసినప్పటికీ వారితో పాఠశాలలను తనిఖీ చేయించడం ఏమిటని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. తనిఖీలకు సీనియార్టీ పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మంది సీనియర్ ఉపాధ్యాయులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 182 ఉన్నత పాఠశాలలు, 78 ప్రాథమికోన్నత, 690 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సీనియర్ ఉపాధ్యాయులను గుర్తించి తనిఖీలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. విద్యా బోధన కుంటుపడుతుందని, పైరవీలకు తావిచ్చినట్లు అవుతుందని, విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని సంఘాల నేతలు పేర్కొంటున్నారు. సీనియర్ ఉపాధ్యాయుల ఎంపిక విషయమై ఇంతకు మార్గదర్శకాలు విద్యాశాఖ అధికారులు జారీ చేయలేదు. ఎంపిక ఏ పద్ధతిలో నిర్వహిస్తారు స్పష్టత లేదు. ప్రస్తుతము పలువురు ఉపాధ్యాయులు డిప్యూటేషన్స్ ఇవ్వాలని పైరవీలు చేస్తున్నారు. కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. దీంతో తమకు పర్యవేక్షణ చేసే అవకాశం ఇవ్వాలని పలు ఉపాధ్యాయులు డిమాండ్ చేసే అవకాశం లేకపోలేదు. విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యా ప్రమాణాలను పెంచాల్సింది పోయి తగ్గించే చర్యలకు తెరలేపటము సరైంది కాదు అంటున్నారు. విద్యా రంగా తిరోగమన చర్యకు ఉత్తర్వులు దోహదపడతాయని అంటున్నారు. ఇప్పుడిప్పుడే విద్యాశాఖ గాడిన పడుతున్న తరుణంలో తిరోగమన చర్యలు తీసుకోవడం సరైనది కాదంటున్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తయారు చేయాలంటే ఈ విధమైన ఉత్తర్వులు అడ్డుగోడగా ఉంటాయని అంటున్నారు. పాఠశాలల పర్యవేక్షణ అధికారులకు ఇవ్వాలే తప్ప ఉపాధ్యాయులకు ఇవ్వడము విద్యా శాఖ విధానానికే విరుద్ధం అంటున్నారు. ఉత్తర్వులను విరమించుకోవాలని లేని పక్షంలో ఆందోళనలకు కార్యరూపము దాల్చనున్నట్లు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

# చిట్టీల పేరుతో ఘరానా మోసం..వసూలు చేసిన సొమ్ముతో పరారీ..

## పోలీసులను అశ్రయించిన బాధితులు





**మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని చిట్టీల పేరుతో అమాయకులైన బాధితుల అవసరాలను అసరాగాచేసుకొని నమ్మించి మోసం చేసి ఉడాయించిన చిట్టీల వ్యాపారి ఘరానా మోసం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెలుగి చూస్తే ఈ ఘరానా మోసంపై బాధితులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కటకం సైదిరెడ్డిగత 30 ఏళ్లుగా బియ్యం వ్యాపారం చేస్తూ చిట్టీల పేరుతో ప్రజలను నమ్మించాడు. గత కొన్నేళ్లుగా సాఫీగా సాగినచిట్టిల వ్యాపారం సదరు చిట్టీల వ్యాపారి దుర్భుద్ధితో సుమారు కోటిన్నర రూపాయలో కుటుంబంతో సహా ఉడాయించినట్లుబాధితులు అలస్యంగా తెలుసుకున్నారు. సదరు కేటుగాడి సమాచారం కొరకు అతని ఇంటి వద్దకు వెళ్లిన బాధితులకునిరాశే మిగిలింది. దీంతో బాధితులు అతని ఇంటి ఎదుట అందోళణ చేపట్టి అనంతరం టూటౌన్ పోలీసులను అశ్రయించిఫిర్యాదు చేశారు. కూలీ నాలి చేసుకొని ప్రతి రూపాయ కూడ పెట్టుకొని చిట్టీలు కట్టామని నిందితుడు ఇలా అర్ధాంతరంగాతమని మోసం చేసి పారిపోతాడని ఊహించలేదని అవేదన వ్యక్తం చేశారు. మొత్తం 70 మంది సభ్యుల నుండి మూడు కోట్లకు పైగా వసూలు చేసి పరారైనట్లు తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు స్పందించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బలగాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లుతెలిపారు. ఇంకా ఫిర్యాదు చేయని పలువురు బాధితుల నుండి రూ.4కోట్లు కాజేసినట్లు సమాచారం.బాధితుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సిఐ రామనర్సయ్య తెలిపారు.

## జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### సాగర్ ఆస్పత్రిలో సమ్మె నోటీసులు అందజేసిన సిఐటియు నాయకులు



**నాగార్జునసాగర్: ప్రభాతవార్త జూన్ 23** జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా 11 ట్రేడ్ యూనియన్లతో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీ మ్నారాయణ జిల్లా నాయకులు ఎస్కె బషీర్ కోరారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటారని ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రవర్తి కి సమ్మె నోటీస్ సిఐటియు నాయకులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, అది కూడా కనీస వేతనం చట్టం అమలు చేయకుండా నామమాత్రపు వేతనాలు ఇస్తున్నారని సిబ్బందికి పూర్తిస్థాయిలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది దేవయ్య, జమీర్,లక్ష్మణ్, శ్యామ్,సత్తి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు : ఎస్ఐ. డి నర్సింహాలు

**పెద్ద అడిశర్లపల్లి, 23 జూన్ ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోకూడదని గుడిపల్లి ఎస్ఐ డి. నర్సింహులు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు గుడిపల్లి ఎస్ఐ డి. నర్సింహులు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు, అనంతరం విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ప్రస్తుతం చెడు వ్యసనాలకు అలవాటు పడి మత్తు ఇచ్చే గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి ఇతర పదార్థాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. ఎట్టి పరిస్థితిలో మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. శీనయ్య,పోలీసు సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 23** మండలంలోని బికెపాడు, నందికొండ వారి గూడెం, ఊటుకూరు, గుంటుపల్లి, బంటు వారి గూడెం, వేంపాడు, రాజన్న గూడెం, పార్వతీపురం,వడ్డెర గూడెం ఆయా గ్రామాలలో సోమవారం రాష్ట్ర యువ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కొబ్బరికాయలు కొట్టి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు వల్లభ రెడ్డి మాట్లాడుతూ ఇందరమ్మ ఇండ్ల ద్వారా అర్హులైన పేదలకు. సొంత ఇంటి కల నెరవేరబోతుందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాసరెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగు విజయ కుమార్ గౌడ్, నర్సింగు కృష్ణయ్య గౌడ్, మెరుగు శ్రీనివ్వాస్, మహమ్మద్ జానీ, మేరెడ్డి స్ఫూర్తి చింతల శంకర్, బత్తుల సుజయ్, రూపని కృష్ణయ్య, సిరి సాల, యాదగిరి , దేవి రెడ్డి నాగిరెడ్డి, జంగిలి నరసయ్య, బత్తుల అశోక్, మజ్జిగపు దయాకర్ రెడ్డి బత్తుల యాదగిరి, కాట్నం , వెంకటేశ్వర్లు బత్తుల అశోక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

*పెద్దవూర, జూన్ 23 ప్రభాతవార్త*



డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు చేయాలని ఎస్ఐ ప్రసాద్, ఎంఈఓ తరి రాము అన్నారు. సోమవారం మిషన్ పరివర్త కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, కృష్ణయ్య, పిడి శివరావు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సిఐ కి వినతి



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 23:** అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల రోడ్డు పక్కనే ఉండడం వల్ల విద్యార్థులు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్స్ స్టాప్ అండ్ గోస్లో సైన్ బోర్డులను కానీ ఏర్పాటు చేయాలని హాలియా సీఐ సతీష్ రెడ్డికి సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జె నిర్మల ఉపాధ్యాయురాలు సరిత వినతిపత్రం అందజేశారు. పాఠశాల ముందు ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిర్భయంగా బడికి రావడానికి అవసరమైన రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. అనంతరం సిఐగా పదోన్నతి పొందిన సతీష్ రెడ్డికి పూల మొక్కల అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు


## గుర్తుతెలియని వ్యక్తి మృతి

*పెద్ద అడిశర్లపల్లి, 23 జూన్, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై చిలకమర్రి స్టేజి వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది, గుడిపల్లి ఎస్సై డి నరసింహులు తెలిపిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి తేదీ 22 06 2025 రోజు రాత్రి అందజ 8: 30 నిమిషాలకు చిలకమర్రి గ్రామ శివారులో సాయి రైస్ మిల్ పక్కన ఎన్ హెచ్167 హైవే రోడ్డుపైన మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న మగ వ్యక్తి వయసు అందజ 25 నుంచి 30 సంవత్సరాలు గల అట్టి వ్యక్తిని మల్లేపల్లి నుండి అంగడిపేట వస్తున్నటువంటి యూనికాన్ బైక్ గిలీ05ని1048 నడుపుతున్నటువంటి బొడ్డుపల్లి ఆంజనేయులు తండ్రి: అబ్బయ్య వయసు 24 సంవత్సరాలు గ్రామం ఘనపురం మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి పైన తెలిపిన గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టగా తీవ్ర గాయాలు అయినాయి చికిత్స నిమిత్తము 108 అంబులెన్స్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చనిపోయినాడు. చిలకమర్రి గ్రామ కార్యదర్శి యాద భవాని ఫిర్యాదు మేరకు కేసు రిజిస్టర్ చేసి విచారణ చేయడం జరిగినది....గుర్తుతెలియని వ్యక్తి ఆచూకీ తెలిసినచోఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు ఎస్సై గుడిపల్లి సెల్ నెంబర్: 8712670227 కొండమల్లేపల్లి సిఐ సెల్ నెంబర్ :8712670157దేవరకొండ ఏ ఎస్ పి సెల్ నెంబర్:8712670207 ఆచూకీ తెలుపగలరని ఆయన కోరారు.

## బైకు తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 23** మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షేక్ గౌరీమియా ఇంటి ముందు రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తన ఇంటి వద్ద ఉన్న బైకు ఆయన తలగబెట్టినట్లు తెలిపారు, సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గడ్డం పశుపతి పరిశీలించి షేక్ గోరేమీ అని పరామర్శించి, ఓదార్చారు విషయంపై ఆరా తీసి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## 5 క్వింటల్ల పీ డీ ఎస్ బియ్యం స్వాధీనం

*మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త*



అక్రమంగా ఆటో లో తరలిస్తున్న 5 క్వింటల్ల పీ డీ ఎస్ బియ్యన్ని సోమవారం నందిపాడు గ్రామ శివారులోని కేశవ దాబా హోటల్ వద్ద మిర్యాలగూడ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.... మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మోలానా, అతని భార్య షేక్ షాహినాలు ఆటో లో ఉప్పు, ముగ్గు అమ్ముతూ తెల్ల రేషన్ కార్డు దారుల వద్ద నుంచి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యన్ని కొనేవారు. ఆలా కొనుగోలు చేసిన బియ్యాన్ని ఎక్కువ ధరకు విక్రయించేందుకే త్రిపురారం వైపు తీసుకు వెళ్తుండగా పోలీసులకు పట్టుబడగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేటున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## ఎన్ఎస్పి భూముల సర్వే

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 23:*

అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో డివిజనల్ సర్వేయర్ పోకల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 10 సర్వేనెంబర్లలోని భూముల సర్వే నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొమ్మిది మంది సర్వే బృందంతో గ్రామ పరిధిలోని 159 సర్వే నెంబర్ లోని భూముల సర్వే నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు తెలిపారు. వారి వెంట తహసిల్దార్ రఘు, ఆర్ ఐ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.



# రైతు ప్రభుత్వంగా నిరూపించుకుంటేనే మద్దతు

*నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:*
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయాల్లో అనేక వాగ్దానాలు చేసి పబ్బం గడుపుకొని ఆపై రైతాంగానికి అన్యాయం చేయడం పరిపాటిగా మారిందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎకరానికి పదిహేను వేలు చొప్పున రైతు భరోసా ఇస్తామన్న వాగ్దానాన్ని ఎన్నికల్లో గెలిచి పబ్బం గడుపుకొన్న అనంతరం పన్నెండు వేలకు కుదించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో లబ్ధి పొందేందుకు ఎకరానికి ఐదు వేల చొప్పున అరకొరగా కొంతమంది రైతులకే రైతు భరోసా ఇచ్చిందని ఆరోపించారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే దురుద్దేశ్యంతోనే ఇప్పుడు రైతు భరోసా ఇవ్వడం మొదలు పెట్టిందని చెప్పారు. నిజంగా కాంగ్రెస్ పార్టీది రైతు ప్రభుత్వమే ఐతే గతంలో ఇవ్వకుండా బాకీ పడ్డ రైతు భరోసా పందొమ్మిది వేల రూపాయలను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేసి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నా పేరు మీద ఉన్న కేవలం ఎకరం పదిహేడు కుంటల భూమికి సైతం ఇంతవరకు ఒక్కపైసా రైతు భరోసా జమ కాలేదని, రైతు రుణ మాఫీ కాలేదని తెలిపారు. తనకే కాదని తనకులా అన్యాయం జరిగిన రైతులు లక్షల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పూర్తిగా చెల్లించి తమది రైతు ప్రభుత్వం అని నిరూపించుకుంటేనే లేనిపక్షంలో ఏరు దాటాక తెప్పను తగలేసే రీతిలో వ్యవహారిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర రైతాంగం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.




## చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ చిరస్మరణీయుడు



*కోదాడ, జూన్ 23, ప్రభాతవార్త:*
చెస్ క్రీడలో ఆసియన్ ఛాంపియన్ గా ఎదిగి కోదాడ పట్టణ పేరును ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మేకల అభినవ్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా అభినవ్ 35వ జయంతి సందర్భంగా దొంగరి. శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అభినవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ చెస్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో అభినవ్ మృతి చెందడం భారతదేశ క్రీడా రంగానికి తీరని లోటు అన్నారు. అభినవ్ పేరిట స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మేకల. అరుణ, వెంకటేశ్వర్లు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి. రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, పైడిమర్రి సత్తిబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్,ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి. కృష్ణయ్య, షేక్ నయీమ్, కమదన చంద్రావు, పంది తిరపయ్య, నామ నరసింహారావు, హెచ్ఆర్ రాజేష్, సుందరి వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు,నాగమల్లేశ్వరి, రహీం, గంధం పాండు, బాజన్, ముస్తఫా, కర్ల సుందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.

*కోదాడ, జూన్ 23, ప్రభాతవార్త:*
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించి జులై 1తో 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పట్టణంలోని అన్ని ఎస్బిఐ శాఖల ఉద్యోగులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన ఉద్యోగులను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బ్యాంకు 71వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోదాడలో సోమవారం ఒక్కరోజే తమ బ్యాంకు ఉద్యోగులు 90 మంది రక్తదానం చేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడుతామని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ ఐయితగాని మహేష్, అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ చింతపల్లి భాస్కర్, బ్రాంచ్ మేనేజర్లు జంగాల వీరస్వామి, సందీప్ కుమార్,దవనం నరేష్, వంశీకృష్ణ,మేకల సాయికృష్ణ,పెర్ని సూర్యతేజ,నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, పవన్ శర్మ,సాయి,సౌజన్య,శైలజ,అపర్ణ,భవాని, జావేద్ పాషా,మోర వెంకటయ్య, షరీఫ్, రాము, నందన్ రెడ్డి,ఉమా మహేష్,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గంగమ్మ జాతర



*నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన నడిగూడెంలో యాదవులు సోమవారము ఘనంగా గంగమ్మ జాతర నిర్వహించారు. బోనాలను ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. అనంతరము గంగమ్మ గుడి వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కలు తీర్చుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. వర్షాలు బాగా కురిసి పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. పెద్ద ఎత్తున భక్తులు జాతరలో పాల్గొని గంగమ్మ తల్లి కృపకు పాత్రులయ్యారు.

## తనిఖీల బాధ్యత అప్పగించొద్దు

*నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు చేసే బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించవద్దని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎస్ జి టి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించాలనడం సరైంది కాదన్నారు. మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ సిఆర్పి ల ద్వారా నివేదికలను తెప్పించుకొని జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపుతున్న సంగతి తెలిసిందే అన్నారు. ఈ నేపద్యంలో ఉపాధ్యాయులకు పాఠశాలలను తనిఖీ చేసే బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేయటం సరైనది కాదన్నారు. జారీ చేసిన ఉత్తర్వులను విరమించుకోవాలన్నారు.

## కొక్కిరేణి లో గంగమ్మ జాతర



*మునగాల జూన్ 23 ప్రభాతవార్త*
మండల పరిధిలోని కొక్కిరేణిలో యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ జాతర ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గంపలతో బోనాలు చెల్లించుకునేందుకు గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు గా తిరుగుతూ గంగమ్మ గుడి చేరుకున్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని వ్యవసాయానికి వాతావరణం అనుకూలించాలని ప్రత్యేక పూజలు చేశారు.

## కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:*
స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. ఖమ్మం కు చెందిన బత్తుల తిరుమలరావు, లక్షీ ్మ దంపతులు 50 కట్టలు సిమెంటు విరాళంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర



*అనంతగిరి జూన్ 23 ప్రభాత వార్త:*
నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయనీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని శాంతి నగర్ గ్రామంలో గ్రామస్థుల సహకారంతో 2.50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలను,సిఐ రజిత రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షి తంగా ఉంటాయన్నారు.నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు.నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాతలను,సీఐ రజిత రెడ్డి,ఎస్సై నవీన్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,చుండూరు వెంకటేశ్వరావు,వెంపటీ వెంకటేశ్వర్లు, గునుకూల గోపాల్ రెడ్డి,బద్దం కృష్ణారెడ్డి,అనిల్ రెడ్డి,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత



*నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:*
డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని ఎక్సైజ్ అధికారులు అన్నారు. డ్రగ్స్ డే సందర్భంగా స్థానికంగా సోమవారము ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. డ్రగ్స్ బారిన పడకుండా యువతను చైతన్య పరచాలని, సమాజంలో డ్రగ్స్ దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షి ంచాలన్నారు. మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకొని చెట్లుగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు శంకర్, మల్లయ్య, ఎస్ఐలు గోవర్ధన్, రామకృష్ణ, జగన్మోహన్ రెడ్డి, వెన్నెల, సురేందర్ బెనర్జీ, శోభారాణి, ఎంపీడీవో హరిసింగ్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ప్రైవేట్ స్కూలు వాహనాల తనిఖీ

*భువనగిరి జూన్ 23 ప్రభాతవార్త:*

ప్రైవేటు స్కూలు వాహనాలను సోమవారం కార్తీక్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్కూల్ బస్సు యొక్క ఫిట్నెస్ గురించి, డ్రైవర్ల లైసెన్స్ , ఆర్. సి ,ఇన్సూరెన్స్ వాహన డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ వేసుకోవాలని తెలుపుతూ నిబంధనలను పాటించని వారిపై జరిమానాలు కేసు నమోదు చేసారు. పాఠశాల యజమానులకు సూచనలిస్తూ వాహనాలు నడిపే డ్రైవర్ల పై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని, పాఠశాలలకు వచ్చే పిల్లలపై డ్రైవర్ల యొక్క దురుసు ప్రవర్తన ఉండకుండా చూడాలని, బస్సు ఎక్కేటప్పుడు , దిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ స్కూల్ సిబ్బంది ని నియమించుకొని వారిని ఇంటిదగ్గర క్షేమంగా దించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ



యలగొండ కృష్ణ, ఎస్సైలు దేవేందర్, రాజు, కానిస్టేబుళ్లు శ్రీధర్ రెడ్డి హనుమంతు, కాసిం, నరేష్, బిక్షపతి పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

*భువనగిరి, జూన్ 23 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి కుటుంబ సభ్యులతో సహ శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో అయోధ్య రెడ్డి కుటుంబ సభ్యులు ప్రధానాలయంలోకి రాగా అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయాలతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వయంభువుల దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకోగా గోత్రనామార్చిన అష్టోత్తర పూజలను అర్చకులు గావించారు. అనంతరం ముఖమండపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తులకు ప్రత్యేకంగా పూజలు చేశారు. ధ్వజస్తంభం దర్శనం మొదటగా చేసుకున్న అయోధ్య రెడ్డి



కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచన మంటపంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసి స్వామివారి విశేష శాలువను పూలమాలతో సత్కరించారు. ఆలయ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు శ్రీ స్వామివారి ఫొటో అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా అయోధ్యరెడ్డి జర్నలిస్టులతో కొద్దిసేపు మాట్లాడారు. పలువురు జర్నలిస్టులు అయోధ్య రెడ్డిని శాల్వాతో సత్కరించి అభినందించారు.

## మహిళల శక్తి వంతికరణ దేశాభివృద్ధికి నాంది

*భువనగిరి, జూన్ 23 ప్రభాతవార్త*

:..జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన మహిళా సంఘాల సభ్యుల, లీడర్ల శక్తివంతీకరణకు తోడ్పడే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ మాడ్యూల్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన శిక్షణ మాడ్యూల్‌లో మహిళా సంఘాల నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, ఆర్థిక నిర్వహణ, స్వయం సహాయ గ్రూపుల పనితీరు మెరుగుపరచే పాఠ్యాంశాలు పొందుపరచబడ్డాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..., "మహిళల శక్తివంతీకరణ దేశ అభివృద్ధికి బలం అని అన్నారు. ఈ మాడ్యూల్ మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళలు ఆధికారబద్ధంగా వ్యవహరించేలా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు.కలెక్టర్ తో పాటు స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , డిఆర్‌డిఓ నాగి రెడ్డి , అడిషనల్ డి.ఆర్.డి.ఓ జంగా రెడ్డి డీపీయమ్ లు ఇతర అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు శిక్షణా బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ

*బీబీనగర్, జూన్ 23 ప్రభాతవార్త:*



మండలంలోని మహాదేవపురం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కావడపు శివారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి, నాయకులు కందాడి బాల్ రెడ్డి, వెంగళ భూపాల్ రెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి, బాధిని ఆంజనేయులు గౌడ్, మునిగాల కృష్ణ, దండెం రవీందర్ ,చెవుల పద్మ రెడ్డి, చెవుల కరుణాకర్ రెడ్డి,మునిగాల సంజీవ,మునిగాల గంగయ్య, మునిగాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూన్ 23 ప్రభాతవార్త*



పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష ్యం అని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. హెచ్ఎండిఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం భువనగిరి మున్సిపాలిటీకి 13 కోట్ల 60 లక్షలు, మండలంలోని గ్రామాలకు 9 కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు గంజి మార్కెట్ యార్డులో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గంజ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూపేదల సంక్షేమమే లక్ష ్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. .గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఏ పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని, మన ప్రజా ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి మూడు వేల ఐదు వందల ఇండ్లు మంజూరు చేసామని అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ప్రజా పాలనలో భాగంగా పేదలకు చేస్తున్న సంక్షేమ పనులను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నాగవర్ధన్ రెడ్డి మండల విద్యాధికారి**

*భువనగిరి రూరల్ జూన్ 23 ప్రభాతవార్త:*




దాతలు సహృదయంతో అందించే సాహయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం భువనగిరి మండలం యర్రంబెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ వైశ్య భవన్ వారు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, టై, బెల్టు, ప్లేట్లు గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేయగా వంటగది నిర్మాణం కోసం దాత రిటైర్డ్ ప్రొఫెసర్ సోలిపురం మధుసూదన్ రెడ్డి, పాఠశాల సౌండ్ సిస్టం ను గ్రామానికి చెందిన గొర్ల వైకుంఠం లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేవ ఎలత, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వరలక్ష్మి ్మ,రజిత, అంగన్వాడీ టీచర్ శైలజ, ఆశావర్కర్ జ్యోతి, గ్రామ మాజీ సర్పంచ్ యశోద, గ్రామస్తులు, మోహన్ రెడ్డి, నాళ్ళ చంద్రం, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

*బీబీనగర్, జూన్ 23 ప్రభాతవార్త:*

మండలంలో కేంద్రంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యం లో జనసంగ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ భారత్ లో అంతర్భాగం అని నినదించిన వ్యక్తి అని ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దు బిడ్డ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కన్వీనర్ కుర్మిండ్ల భాస్కర్ గౌడ్, కో కన్వీనర్ ఆకుల అఖిల్ ఆధ్వర్యంలో మండలంలోని దుర్గమ్మ గుడి వద్ద 11మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇంజమూరి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బానోత్ బాలు నాయక్, బిట్ల రవి, యువమోర్చ మండల అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్, మండల యువమోర్చా ఉపాధ్యక్షుడు కోటి ప్రదీప్ గౌడ్, బూత్ అధ్యక్షులు పసులాది శ్రీకాంత్ ముదిరాజ్, నక్కిర్తి శ్రీకాంత్ ముదిరాజ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్నం పట్ల గ్రామంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్, బూత్ అధ్యక్షుడు మరి మహేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, నాయకులు పర్రి జహంగీర్, మర్రి శ్రీకాంత్ ఊట్ల శివ, పర్వతం సుధాకర్, చాట్ల నాని తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*చండూరు రూరల్,23జూన్,ప్రభాతవార్త:*

జులై 7వ తేదీన ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన పెద్ద ఎత్తున్న నిర్వహించాలని,దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను గౌరవించాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిదు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. కస్తాల గ్రామంలో ఆకారపు ఏసన్న మాదిగ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఎమ్మార్పిఎస్ సదస్సుకు నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకోంస మంద కృష్ణమాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు.ఈ పోరాటానికి అన్నికులాలు మద్దతు ఇవ్వడం జరిగిందని,ఉధ్యమానికి



సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉధ్యమం మాదిగల కోసమైనప్పటికీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందన్నారు.అన్నివర్గాల కోసం ఉధ్యమం ద్వారా సేవ చేసినందుకే మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని,మాదిగ జాతికి గర్వకారణమన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో భవిష్యత్తులో అన్నివర్గాల ప్రయోజనాలకోసం ముందుకు వెళతామన్నారు. ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం నూతన గ్రామకమిటి ఎన్నిక నిర్వహించారు.గ్రామశాఖ అధ్యక్షుడుగా ఆకారపు గణేష్ మాదిగ,జనరల్ సెక్రటరీగా గంటకంపు రాజుమాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్‌పి రాష్ట్ర నాయకులు మేడి శంకర్‌మాదిగ,జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్,మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్‌మాదిగ, చండూరు మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి చరణ్‌మాదిగ, సీనియర్ నాయకులు గంటకంపు అశోక్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



*చండూరు రూరల్,23జూన్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పలువురు సహాయ సహకారాలు అందించడం సంతోషకరమని ఎంఈవో ఉట్కూరి సుధాకర్‌రెడ్డి అన్నారు.చండూరు మండంలోని ఉడతలపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం తన సొంత ఖర్చులతో పాఠశాలకు పెయింటింగ్ వేయించారు.అదేవిదంగా మరో పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు కట్ట అలివేలు యాదగిరి పంపిణీ చేశారు.బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.ఈ సందర్భంగా దాత సేవల కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉడతలపల్లి పాఠశాల హెచ్ఎం సంగీత,ఉపాద్యాయులు రాజేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుషిపాక శంకర్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి

*చండూరు,23జూన్,ప్రభాతవార్త:*



గత నెలలో జరిగిన సామాజిక సర్వేలో పని చేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు ఇస్తామన్న వేతనం నేటివరకు ఇవ్వలేదని,వారికి ఇస్తానమన్న డబ్బులు వెంటనే అందించాలని కోరుతూ సోమవారం సామాజిక ఉధ్యమకారుడు కొమ్ము గణేష్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో పని చేసిన డేటాఎంట్రీ ఆపరేటర్ల కు ఒక అప్లికేషన్‌ఫామ్‌కు 30రూపాయల చొప్పున ఇస్తామన్నాని,నెలలు గడిచిన్నా ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని,వీలైనంత త్వరగా వారికి డబ్బులు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## బాలికలను గుర్తించినప్పుడే సమాజాభివృద్ధి

*కొండమల్లేపల్లి,23జూన్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల కళాశాలలో సోమవారం బాలికా సాధికారతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా సాధికారత అంటే బాలికలకు సమాన అవకాశాలు కల్పించి ,వారిని పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి వీలు కల్పించడమన్నారు.బాలికలను విద్య,ఆరోగ్యం,ఆర్థిక స్వయం సమృద్ధి వంటి రంగాల్లో శక్తివంతం చేయడం ఇందులో ఇమిడి ఉంటుందని,ఇది సమాజంలో లింగ సమానత్వం పెంపొందించడానికి,బాలికల జీవితాలను మెరుగు పరచడానికి ముఖ్యమైన అంశమని అన్నారు.బాల్యవివాహాలు జరగడానికి గల కారణాలు,వాటివల్ల జరిగే అనర్థాలను ఆమె వివరించారు.ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి లక్ష్మణ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి.ఉమెన్ హెల్ప్‌లైన్, పర్సనల్ హైజీన్ గురించి,విద్యార్థులు లక్ష్యాలను చేరేమార్గాలను శ్రీదేవి, ఏఎన్ఎం అనూష,అనురాధలు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల ప్రిన్సిపాల్ శౌరిలు, ఎంఈవో నాగేశ్వర్‌రావు,ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ టీచర్లు అనురాధ, పద్మప్రియ,హెల్త్ డిపార్ట్‌మెంట్ అనూష,చైల్డ్ హెల్ప్‌లైన్ లక్ష్మణ్,ఉమెన్ హెల్ప్‌లైన్ శ్రీదేవి,పాఠశాల సిబ్బంది,విద్యార్థినీలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




*చండూరు,23జూన్,ప్రభాతవార్త:*

మాదకద్రవ్యాలు,డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని,విద్యే లక్ష్యంగా ముందుకు సాగాలని చండూరు సిఐ కె.ఆదిరెడ్డి,ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ అన్నారు.సోమవారం చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థలలో మాదకద్రవ్యాలవల్ల కలిగే అనర్థాలపై అవగాహనా మొక్కలునాటే కార్యక్రమంనిర్వహించారు.నేటి సమాజంలో మాదకద్రావ్యాలు,డ్రగ్స్‌కు అలవాటుపడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,వాటి దుష్ఫలితాలు భవిష్యత్తును అంధకారం చేస్తాయని అన్నారు.తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని,ఉన్నత స్థానాలకు చేరాలన్నారు.కుటుంబానికి తోడుగా నిలవాలని తెలిపారు.తెలిసి తెలియక మాదకద్రవ్యాలకు ఆకర్షితులై యువత వాటిని విచ్చలవిడిగా వినియోగిస్తున్నారన్న సమాచారాలు వస్తున్నాయని,యువత,విద్యార్థులు వాటిబారిన పడకుండా ఉండాలని,పుట్టిన ఊరుకు,తల్లిదండ్రులకు పాఠశాలలకు పేరుతేవాలని అన్నారు.మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సిఐ ఆదిరెడ్డి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మాజిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు,అనంత చంద్రశేఖర్,గంట సత్యం,గజ్జల కృష్ణారెడ్డి,ఎస్ఐ లింగారెడ్డి,కానిస్టేబుల్స్ రాంబాబు,కౌశిక్,శ్రీకాంత్,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ఇన్చార్జిప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక,ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జికి నివాళులు

*మర్రిగూడ,23జూన్,ప్రభాతవార్త:*



బిజెపి మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొన్నారు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రముఖ రాజకీయ న్యాయవాదిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ప్రధాని మోడీ ఒక గొప్ప సంకల్పంతో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపిన ఘనత మోడీకే దక్కిందన్నారు.ప్రజా సంక్షేమంకోసం అనేక సంక్షేమ పథకాలు అములు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి హామీలను నెరవేర్చకపోగా,వారిని మభ్యపెడుతుందని,కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతుందని విమర్శించారు.బిజెపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు యాస అశోక్‌రెడ్డి,జిల్లా ధళిత మోర్చా నాయకులు గార గోపాల్,మండల ఉపాధ్యక్షులు కేసరి రవీందర్‌రెడ్డి,సిలువేరు వెంకటేష్,గ్యార రామలింగం,నరసింహచారి,మండల ప్రధాన కార్యదర్శులు చాపల వెంకటేష్,రాకొండ ప్రదీప్‌రెడనఇడ,సీనియర్ నాయకులు మామిడి పరుశురాం,నారోజు కుమారస్వామి,జిల్లా కిషోర్,మండల కార్యదర్శులు అంబాల రమేష్‌గౌడ్,శోభన్‌బాబు,గిరిజన మోర్చా అధ్యక్షులు భాస్కర్ నాయక్,కొట్టం నాగరాజు,పంగ యాదయ్య,బూత్ అధ్యక్షులు వడ్డేమాన్ సైదులు,వట్టికోటి జగన్,దేవేందర్,రమావత్ ప్రసాద్, పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన అధికారులు



*గట్టుప్పల్,23జూన్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు ఐన లబ్దిదారులు ఇర్వల ఇందిరమ్మ,ఇర్వల పారిజాతల ఇండ్లకు సోమవారం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమానికి వ తహసీల్దార్,గ్రామ ప్రత్యేక అధికారి కె.రాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడంలో భాగమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీ,పగిళ్ల శంకరయ్య,భీమగాని మల్లేశం,లబ్దిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతంపేట కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

*గట్టుప్పల్,23జూన్,ప్రభాతవార్త:*

మండలంలోని అంతంపేట గ్రామంలో ఇంటిస్థలాల పంపిణీ విషయంలో జరుగుతున్న అసమానతలపై కుల వివక్షపోరాట సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గుడిసెలు వేసుకున్న పేద ప్రజలపై పంచాయతీ కార్యదర్శి వివక్ష చూపుతూ వేధింపులకు గురిచేస్తున్నరని ఆరోపించారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శి,ఎమ్మార్వో,ఆర్డీవోలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బెదిరింపు ధోరణి మానుకోవాలని,ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పయనించాలన్నారు.గతంలో ఇచ్చిన ఇంటిస్థలాల పట్టాలను పునరుద్దరిచంఇ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. బెదిరింపులకు గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలని,భూమి పట్టాల పంపిణి పారదర్శకంగా కొనసాగించాలని కోరారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జికి ఘనంగా నివాళులు



*చండూరు,23జూన్,ప్రభాతవార్త:*

జనసంఘ్ వ్యవస్థాపకులు,మాజీ కేంద్ర మంత్రి డా.శ్యామా ప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివస్ సందర్భంగా సోమవారం భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఇద్దరు ప్రధానులు ఉండకూడదని కాశ్మీర్ పూర్తిగా భారత్‌కు చెందాలని అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జి అని ౦ స్మరించుకున్నారు.ఆయన స్ఫూర్తితో నరేంద్రమోడీ 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్‌కి స్వేచ్ఛనిచ్చారన్నారు.అనంతరం స్థానిక బస్టాండ్,రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు,సముద్రాల వెంకన్న,అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీను,ఇరిగి ఆంజనేయులు,సామ వెంకట్‌రెడ్డి,ఉధ్యమనాయకులు కళ్లెంసురేందర్‌రెడ్డి, కోమటి ఓంకారం,పులకరం నాగరాజు,పల్లెగోని చంద్రమౌళి,బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం,కారింగు రాజు,అనిమళ్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి ద్వితీయ వార్షికోత్సవం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 23*

అనంత స్వర్ణ గిరిలో పట్టాభి సీతారామస్వామి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ మరియు తుమ్మలగూడెం , మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంత స్వర్ణ గిరి శ్రీ పఠాభి సీతారామచంద్ర స్వామి కళ్యాణ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా 3 రోజుల పాటు చండీ ఉపాసకులు కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజు శర్మ , శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి బాగ్యమ్మ. ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో వేద పండితుల మద్య సన్నాయి మరియు హనుమాన్ భజన భక్త బృందం చే సంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.. ఈ మూడు రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని.ఆదివారం రోజున ఉదయం నుండి మాహా సుదర్శన హోమం , పూర్ణాహుతి బలిహరణ



, మంగళ శాసనములు తోపాటు విష్ణు సహస్రనామాలు , స్తోత్ర పారాయణం, ఉత్సవ ప్రధాన హోమం , పూర్ణాహుతి విన్నపాలు , మంగళ శాసనములు లాంటివి జరుగుతాయి అధిక సంఖ్యలో విచ్చేసిన జయప్రదం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు గ్రామ పౌరోహితులు నరసింహచార్యులు , యాట వెంకన్న , వర్రే నరసింహ , సామజిక కార్యకర్త వేముల సైదులు , కొనతం కృష్ణారెడ్డి , యనాల నర్సి రెడ్డీ, దంతూరి లింగయ్య ,సత్తయ్య , నల్ల ప్రకాశ్ రెడ్డి, నర్శి రెడ్డీ, మహిళలు.తదితరు పాల్గొన్నారు..




## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

*చిట్యాల, జూన్ 23, ప్రభాతవార్త*



జనసం వ్యవస్థాపకుడు మాజీ కేంద్రమంత్రి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివస్ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, వనం అంజయ్య, బోడిగే అశోక్, చికిలాంమెట్ల అశోక్, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్, కంచర్ల శంకర్ రెడ్డి, కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను, దామరోజు నాగరాజు, పాలకూర వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## నూతన సబ్ ఇన్స్పెక్టర్ కి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 23*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఉప్పల సతీష్ శాలిగౌరారం నుండి కేతేపల్లి కి బదిలీ పై వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించారు, ఉప్పల సతీష్ ని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం జాన్ రెడ్డి, మట్టి సాల్మన్, అక్కెనపల్లి నాగయ్య, జటంగి వెంకన్న, బండమీద రవి, మాందాస్ పరుశరాములు గౌడ్, దోమల పెల్లి సంపత్ నాయకులు నూతన సబ్ ఇన్స్పెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు

*చిట్యాల, జూన్ 23, ప్రభాతవార్త*

యువత మాటక ద్రవ్యాలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సిఐ నాగరాజు అన్నారు. సోమవారం అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి



మాదకద్రవ్యా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలని కోరారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్రిన్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్ తదితరులు ఉన్నారు.

## మట్టి తరలింపు పై ఆర్డీవో ఆగ్రహం

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 23*



నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామం లో సోమసముద్రం చెరువు మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న, పట్టించుకోని అధికారులపై ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు, స్థానికులు నల్లగొండ ఆర్డీవోని కలిసి. సోమచెరువు మట్టి త్రవ్వకాలను వెంటనే నిలిపివేయాలని. కాంట్రాక్టర్ యొక్క పరిమితి 5000 మెట్రిక్ టన్నులని, ఇప్పటివరకు కాంట్రాక్టర్ 25 వేల మెట్రిక్ టన్నులపైగా మట్టిని తరలించారని, వెంటనే కాంటాక్ట్ యొక్క లైసెన్స్ రద్దు చేయాలని గ్రామంలోని సదరు యువకులు, ఆర్డీవో విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏఈ ఇప్పటివరకు 2000 మెట్రిక్ టన్నులు మాత్రమే తీసుకెళ్లినట్లు.తప్పుడు సమాచారం ఇస్తుందని యువకులు ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు , ఆర్డీవో. వెంటనే ఫోన్ చేసి అధికారులపై ఆగ్రహించి సమస్యను వెంటనే పరిష్కరించాలని , మట్టి త్రవ్వకాలను నిలిపివేయాలని అధికారులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్, ఎల్లారెడ్డిగూడెం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి రమేష్, బి.ఎస్.పి మండల కోశాధికారి పాలే మహేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ , మహాసేన యూత్ అధ్యక్షులు మేడి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు దండు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పోతుల రాములు దిశాదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 23*



నకిరేకల్ పట్టణ కేంద్రానికి చెందిన పోతుల రాములు దశదినకర్మ లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.నకిరేకల్ పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు ఆరుట్ల శ్రవణ్ , అనారోగ్య కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య , నేడు వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగ తెలుసుకున్నారు, మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రాచకొండ శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం గణేష్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంగలిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 23*



రాత్రి మంగలిపల్లి గ్రాము యందు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ముఖ్య అతిదులుగా నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధికారి ప్రతిని నక్కారాంభనేష్ ముదిరాజ్ ఆద్వర్యంలో ఏర్పాచేయనైనది అద్యక్షులు గా కందికంటి లింగయ్య ,ఉపాధ్యక్షుడుగా గుండాల చిన్నసోములు, ప్రధాన కార్యదర్శి లుగా, చింతల యల్లయ్య, అంతటి రాములు గౌడ్, కార్యనిర్వాణ కార్యదర్శి గా శ్రీ గుత్తా మోహన్ రెడ్డి,శ్రీ బొస్క రాములు, పైల్ల లచ్చయ్య,కార్యదర్శి గా కంచర్ల ఈశ్వరా చారి, కోశాధికారిగా రాచకొండ గోపి, తదితరులు ఎన్నికైనారు.

## బాలల హక్కులపై అవగాహన సదస్సు

**కట్టంగూర్, జూన్ 23, ప్రభాతవార్త,** ఆశ్రమ పాఠశాల విద్యాలయం ఐటిపాముల నందు బాలల యొక్క చట్టాలపై, సమస్యలపై బాల్య వివాహాలపై,పాక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్.రేవతి, మహిళా శిశు సంక్షేమ శాఖ సూప ర్వైజర్ శారదారాణి, మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత , సూపర్వైజర్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ్రమ పాఠశాల స్టాఫ్, మరియు పిల్లలు పాల్గొన్నారు.



## నాటకం అనగా గుర్తుకు వచ్చేది సురభి నాటకం.

**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 23** కంప్యూటర్ యుగంలో కూడా, నాటకానికి, ఆదరణ తగ్గలేదు.దానికి నిదర్శనమే నార్కెట్పల్లిలో వేసిన శ్రీ శారవిజయ నాట్య మండలి సురభి నాట్యమండలి, కాంతామాతి.నాటకమని మాజీ సర్పంచ్ దూధిమెస్లత్తయ్య, అన్నారు నాటకాని వీక్షించి,కళాకారులను అభినందించారు.ఈ కాంతమతినాటకం ఆద్యంతమూ. తిలకించి నాటకం చాలాబాగున్నదని,కళాకారులుచక్కగా నటించారని,ఇలాగేనాటకాలకు ప్రజల ఆదరఎప్పుడూ వుండాలని ఆయన ప్రశంసించారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్**

**నల్గొండ టౌన్ జూన్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలను విస్మరించి అనరులకే ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు మంజూరు చేయడానికి తప్పు పట్టారు గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇల్లు సెలెక్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలైన ఇందిరమ్మ ఇండ్లు కొద్ది మందికే ఇచ్చి చేతులు దులుపుకుంటుందని అర్హత ఉన్న పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఐద్వా అధ్యక్షరాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అయినా ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, మహిళలకు 2500 ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో మహిళ స్త్రీ శక్తి భవనాలను నిర్మించాలని అర్హత ఉన్న వారందరికీ వృత్తి శిక్షణ అందించాలని కోరారు.



గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను కోటీశ్వరులు చేయడం అంటే ఉన్న సంక్షేమ పథకాలను ఊడదీయడం కాదని వృత్తి నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. చదువుకున్నా నిరుద్యోగ యువతులు పనులు లేక అల్లాడుతున్నారని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులు నిర్వీర్యం చేశారని చేసిన పనికి కూలి లేదని చేద్దామన్న పనిలేదని ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వలన ఉపాధి పనులు దొరకడం లేదని అన్నారు. సంవత్సరానికి 200 పనిదినాలు రోజుకు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కక్ష వైఖరితో ఉపాధి పనులకు నిధులను కేటాయింపులు జరపడం లేదని తెలిపారు. దేశంలో మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు జరుగుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కనీసం ఒక్క పథకమైన మహిళలకు అమలు చేశారా అని నిలదీశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. మద్యం మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ అశ్లీల సినిమాల వలన సమాజంలో దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయని అన్నారు దీని వలన అనేక దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలందరికీ విద్యా వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు వైద్యం అందడం లేదని తీవ్రమైన నిరక్ష్యాన్లికి గురై అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జిల్లాలో గల్లి గల్లి కి బెల్ట్ షాపులు అయ్యాయని ఆర్థిక వనరులపైనే ప్రభుత్వం ఆధారపడుతుందని ప్రజల జీవితాలను గాలికి వదిలేశారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం సరే కానీ బస్సుల సంఖ్య పెంచాలని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ పాదూరి గోవర్ధన, తుమ్మల పద్మ, భూతం అరుణ్ కుమారి, బోయిన నాగమణి, కారంపూడి ధనలక్ష్మి, మర్రిగూడెం లక్ష్మి, ,సుల్తానా, ధనావత్ కౌసల్య, జంజిరాల ఉమా, బోల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*.నల్గొండ. ప్రభాతవార్త .జూన్ 23*

యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు మాదక ద్రవ్యాల రహిత సమాజంగా నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి జిల్లా ఎస్పీయువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష య్ సాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు.అంతర్జాతీయ యాంటి డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆదిత్యా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో కలసి జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో మొక్కలు నాటి మాదక ద్రవ్యాలు వినియోగ వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక,సామాజిక దుష్పరిణామాల పై అవగాహన కల్పిస్తూ మాట్లా డుతూ.. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలనీ పిలుపునిచ్చారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే



సమాచారం అందించాలని అన్నారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా పోస్టర్ ను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల వలె పాటుపడాలి అన్నారు. డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారానమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,2 టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష మ్మయ్య, ఆర్.ఐలు సంతోష్ హరిబాబు, యస్.ఐలు సైదులు, సైదాబాబు,శంకర్, సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల విద్య పైన చిత్త శుద్ధిలేని రాష్ట్ర ప్రభుత్వం

*కట్టంగూర్, జూన్ 23, ప్రభాతవార్త*

పేదల విద్యపై తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఆరోపించారు. కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల సందర్భంగా రెండవ రోజు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదన్నారు. విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రకటనలకి ఆర్భాటాలకే పరిమితమైన మెనూ ఎక్కడా సక్రమంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది లేరని కనీసం ఈ పూటన ఏమి పెట్టాలి అనేది కూడా ప్రభుత్వం నిర్ణయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మెరుగైన విద్య అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. రెండవ రోజు రాజకీయ అర్థశాస్త్రం పాఠాన్ని సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ పిట్టల రవి బోధించారు. సంఘ నిర్మాణం అని పద్ధతులు భవిష్యత్తు కర్తవ్యాలను జిల్లా కార్యదర్శి పాలడుగు నాగ అర్జున బోధించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రెవిడాల పరుశరాములు, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఒంటెపాక కృష్ణ, గాదె నరసింహ కోడిరెక్క మల్లయ్య, బొల్లు రవీందర్, పెరికే విజయకుమార్, చిలుముల రామస్వామి, దండు రవి, దేవయ్య, బొల్లంపల్లి రవి బొడ్డు బాబురావు,తక్కెళ్ళపల్లి శ్యామ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మూసుకు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ



వార్త

## పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ టౌన్ జూన్ 23, ప్రభాత వార్త:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

*కట్టంగూర్,జూన్ 23, ప్రభాతవార్త,*



దేశం కోసం పదవులను తృణప్రాయంగా త్యజించిన జాతియ వాది, ఏక్ దేశ్ మే దో నిషాన్,ధో విధాన్,ధో ప్రధాన్ నహీ చలేగా నహీ చలేగా అంటూ జమ్ముకాస్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు కోసం పోరాడుతు అసువులు భాచిన త్యాగశీలి, జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భలిధాన్ ధివస్ సందర్భముగా ఆ మహనీయునికి కట్టంగూరు మండలంలోని అయిటిపాముల గ్రామములో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల బీజేపీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ , ప్రదాన కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్ , ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, బూత్ అధ్యక్షులు అంతటి రాజు, నాగచైతన్య రేణుశ్రీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన డిండి యువత



**డిండి, జూన్ 23, ప్రభాతవార్త,** డిండి గ్రామంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ ఇరుగు పొరుగు వారు ఇచ్చే ఆహారాన్ని తింటూ జీవనం సాగించే గుర్తు తెలియని వ్యక్తికి పిట్స్ రావడంతో అంబులెన్స్ లో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడే మృతి చెందడంతో అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమి తెలియక పోవడంతో అంత్యక్రియలు డిండి పట్టణంలో నిర్వహించారు . కార్యక్రమంలో తండు చంద్రయ్య గౌడ్ , బొల్లె శైలేష్, ఏటి కృష్ణ, బాదమోని శ్రీనివాస్ గౌడ్, చింతపల్లి నరేష్, రషీద్, వావిల్ల అంజి , గుర్రం సురేష్, బుషిపాక గోవర్ధన్ మోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి



..ఆలేరు జూన్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 25న వరంగల్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రజలు మేధావులు ప్రగతిశీల ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు మామిడాలబాల మల్లేష్,చేనేత కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)జిల్లా నాయకులు చింతకింది సత్యనారాయణ,చింతకింది సిద్దులు,చింతకింది గణేష్, చింతకింది కృష్ణహరి,బేతి రవి, బేతి చందు,రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మొల్లగూడెం పాల చైర్మన్ గా బాలరాజు రెడ్డి

రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త



మల్ల గూడెం గ్రామంలో పాల సొసైటీ ఎన్నికలు సోమవారం నిర్వహించగా అధ్యక్షులుగా జన్నపల్లి బాలరాజు రెడ్డి 11 వ, సారి ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. నూతన డైరెక్టర్ గా జన్నపల్లి బాలరాజు రెడ్డి, రెడ్డబోయిన రాజు, గొడుగు కనకయ్య ల ను ఎన్నికల అధికారి నీల కుమార్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

హుజూర్ నగర్ రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలో ని మర్రిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆశ వర్కర్ గల్లా జానకి లక్ష్మి బహుకరించిన టై , బెల్టులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందించిన సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించి ,ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే మీరావలి, ఉపాధ్యాయులు రాంబాబు, సిఆర్పి బ్రహ్మం విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షి ంచుకోవాలి



మునగాల జూన్ 23 ప్రభాతవార్త

మొక్కలు నాటి సంరక్షి ంచుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి బి. సునీత అన్నారు. పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించి మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా మొక్కలు నాటి సంరక్షి ంచుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న మంచి చెడులను గుర్తించాలని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవాలంటే మొక్కలు ఆధారం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి అంగన్వాడి టీచర్లు సంధ్యారాణి ,మాణిక్యం, మనీ ఎల్లమ్మ ,కమల, రూప తదితరులు

## ఆర్టిఐ కమీషనర్ ను సన్మానించిన తహసిల్దార్

తుర్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త



తుర్కపల్లి లో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సోమవారం తహసిల్దార్ జి. దేశ్యా నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, ఆర్ ఐ లు జహంగీర్ ,రఘు రామారావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



మోటకొండూర్ జూన్ 23 ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద గ్రామ పంచాయతీ అయినా మోటకొండూర్ పట్టణానికి 23 ఇంద్రమ్మ ఇండ్లు ఇవ్వడం చాలా బాధాకరమని అన్నారు పట్టణానికి 200 ఇండ్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులకే కాదు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల యాదయ్య,ఎండి బురాన్,అనంతుల జంగారెడ్డి , జీవిలికపల్లి వెంకటేష్ ,నల్ల జాంగిర్, బోలగాని లక్ష్మీ నారాయణ, బాల్ల లింగం, రేగు నాగులు, దడిగా మధు, పల్లపు మధు, బోట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్, బోట్ల నరేష్ ,నాంపల్లి భాను, తదితరులు పాల్గొన్నారు..

## ఏ పి ఓ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ

తుర్కపల్లి ,జూన్ 23 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ఉపాధి హామీ పథకం నూతన ఏపీఓ గా ఎర్ర నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తుర్కపల్లి మండల ఏపీఓ గా పనిచేసిన లింగపల్లి నర్సయ్య యాదగిరిగుట్ట మండలానికి బదిలీ అయ్యారు.యాదగిరిగుట్టలో పనిచేసిన ఎర్ర నారాయణ బదిలీపై తుర్కపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అందుబాటులో ఉంటూ తుర్కపల్లి మండలాన్ని జిల్లాలో మొదటి స్థానానికి తేవడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ యశోద, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, భాస్కర్, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీలత, వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా ,ఇంద్రయ్య, మహేష్,పెంటయ్య, కల్యాణి,కవిత, సుజాత, జయ లక్ష్మీ పాల్గొన్నా

## కవిత కుటుంబానికి సహాయం

రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రామ్ గొల్ల కవిత కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్,ఎర్ర బాబు, కోయ బాలాజ్, లక్ష్మణ్, జనార్ధన్ బాబు, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, కాకళ్ళ ఉపేందర్, గౌటే భాస్కర్,గౌటే అరుణ్, కిరణ్ తదితరులు ఉన్నారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మహమ్మద్ మెహబూబీ కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసారు. మిత్రులు రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, ఎర్ర బాబు,కోయ బాలాజ్, లక్ష్మణ్, పెద్దోళ్ల రవి, జనార్ధన్, బాబు, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, కాకళ్ళ ఉపేందర్, గౌటే భాస్కర్, గౌటే అరుణ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో , పరమశివుడికి రుద్రాభిషేకం

రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త

రాజాపేట లోని మహిమాన్విత సకల దేవతానిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మాస శివరాత్రి పురస్కరించుకొని రుద్ర హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజ్యులు జరుపగా భక్తుల శివ నామస్మరణతో ద్రోహమ కార్యక్రమాన్ని చేపట్టారు. గణపతి పూజ కార్యక్రమ పూజను ఆరంభించారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు, సోమయ్య, బీర్రు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలి



మునగాల జూన్ 23 ప్రభాతవార్త

విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలని, సమాజంపై అవగాహన పెంచుకోవాలని సిఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాకత్ గూడెం హైస్కూల్లో విద్యార్థులకు సమాజంలో ఉన్న రుగ్మతల పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి ప్రమాదకరమైన అలాంటి సమాజం నుంచి అరికట్టాలన్నారు మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి గంజాయి, డ్రగ్స్ లాంటి వారికి దూరంగ ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఎంపీఓ నరేష్ , ఏపీవో శైలజ , ఎస్సై ప్రవీణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ గానడిగూడెం వాసి

నడిగూడెం, జూన్ 23, ప్రభాతవార్త:



జాతీయ మానవ హక్కుల కమిటీ నల్లగొండ జిల్లా చైర్మన్ గా నడిగూడెం కు చెందిన వట్టికూటి లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ సోమవారము ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డి లు లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మానవ హక్కుల సంఘాన్ని బలోపేతం చేస్తామని కమిటీలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తనను నియమించిన రాష్ట్ర, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## చేయూత యూత్ ఆధ్వర్యంలో బుక్స్ పెన్నులు పంపిణీ



మునగాల జూన్ 23 ప్రభాతవార్త

చేయూత యూత్ ఆధ్వర్యంలో పెన్నులు బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామాజిక సేవా కార్యకర్త గంధం. సైదులు అన్నారు. మునగాలకు చెందిన చేయూత నిర్వాహకులు గోపి పుట్టినరోజు సందర్భంగా స్థానిక పాఠశాలలో పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసినట్టు తెలిపారు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేయూత నిర్వాహకులు గోపి, సతీష్, దిలీప్, రాజ్ కమల్, పవన్, సూర్య, ప్రసన్న, దీపక్, వంశీ, ప్రదీప్, నవీన్, పండు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త

గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆవుల మైసయ్య మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు ఆవుల అశోక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, ఆలేటి శ్రీశైలం ,నడబోయిన కృష్ణ ,ఆవుల సుధాకర్, పాల్గొన్నారు

## పాల సంఘం చైర్మన్ గా దొంతిరి సోమిరెడ్డి

ఆలేరు జూన్ 23 ప్రభాతవార్త

బైరాం నగరం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొంతిరి సోమిరెడ్డి 13 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా దొంతిరి శంకర్ రెడ్డి, కోరిపల్లి మంజులను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో గొట్టం దయాకర్ రెడ్డి, మామిడాల అంజయ్య, బాల్ నరసయ్య, కలమ్మ, మహేందర్, వెంకటేష్, కిరణ్, పాల సంఘం కార్యదర్శి సామల శ్రీకాంత్ ఉన్నారు.

# లక్కీడ్రా పేరిట ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్ళు

**2,600 మంది సభ్యుల నుండి రూ.3.90కోట్లు వసూలు**

**-వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు..**

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త



ప్రజల అమాయకత్వం, బలహీనత అసరాగా చేసుకున్న కేటుగాళ్ళు నెల నెలా లక్కీ డ్రా పేరిట బహుమతులను ఆశ చూపారు.ఊరూరా ఏజెంట్లను పెట్టుకొని కోట్ల రూపాయలు కొల్లగొట్టిన వైనం సోమవారం మిర్యాలగూడలో వెలుగులోకి వచ్చింది.వారి ఉచ్చులో చిక్కి మోసపోయిన బాధితులు న్యాయం చేయాలంటూ పోలీసుల చుట్టుతిరుగుతున్నారు.వివరాలు పరిశీలిస్తే..నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కొమ్ము కోటేశ్వర్‌రావు, బచ్చలకూరి శ్రీనివాస్, కొమ్ము నరేష్‌లు అనే ముగ్గురు వ్యక్తులు పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో ఆర్కె ఎంటర్ ప్రైజెస్ పేరిట దుకాణం తెరిచారు. తమకు అనుకూలమైన వారిని ఏజెంట్లుగా నియమించినెలకు వెయ్యి చొప్పున 15 నెలలు చెల్లిస్తే అంతే విలువైన వస్తువుతో పాటు నెల నెలా లక్కీ డ్రా పేరుతో ఆట్టుకున్నారు.లక్కీ డ్రాలో గెలిస్తే డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదంటూ నమ్మ బలికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేసి సభ్యులను చేర్పించారు. అదృష్టం బాగుంటే లక్కీ డ్రాలో విలువైన కార్లు బైక్‌లు బంగారు నగలు అన్ని మీవేనంటూ ఊదరగొట్టారు.ఏజెంట్ల మాటలు నమ్మబలికి సుమారు 2,600 మందిని స్కీమ్‌లో సభ్యులుగా చేర్చుకున్నారు. మొదట కొంతమందికి గిఫ్టులుఅందించి నమ్మించిన నిర్వాహకులు, వాయిదాలు పూర్తయిన సభ్యులకు వస్తువులు




ఇవ్వకుండా శఠగోపం పెట్టారు. అ తర్వాతటార్గెట్ రీచ్ కాగానే బోర్డు తిప్పేసి పత్తా లేకుండా పోయారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్కీ డ్రా పేరిట అమాయక ప్రజల నుండిరూ.3.90 కోట్లకు పైగా కొల్లగొట్టినట్లు సమాచారం. జనవరి నెలలోనే స్కీమ్ కాలపరిమితి ముగిసినప్పటికీ ఇప్పటి వరకు దాదాపు 2వేల మంది సభ్యులకు ఎలాంటి బహుమతులు అందజేయకపోవడంతో సభ్యులు ఏజెంట్లపై తీవ్ర ఒత్తిడి తీసుకవచ్చారు.ఏజెంట్లు స్కీమ్ నిర్వాహకులను ఈవిషయమై ఎన్నిసార్లు ప్రశ్నించినప్పటికీ రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని,గట్టిగానిలదీస్తే అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన వందలాదిమందిసభ్యులు, ఏజెంట్లు సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకొని పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా పలువురు ాధితులు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలన్నారు. అనంతరం పట్టణానికి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ పందిరి అనిత మాట్లాడుతూ ఏజెంట్ మాటలు నమ్మి తమ వార్డు పరిధిలోని దాదాపు వందమంది సభ్యులుగా చేరి నెలకు వెయ్యి చొప్పున ఒక్కొక్కరు రూ.15వేలు చెల్లించారని, అప్పై నెలలు గడిచిన బహుమతులు అందజేయలేదన్నారు. ఇ విషయమై నిర్వాహకుడు రమేష్‌కు తాను ఫోన్ చేసి మాట్లాడిన రేపు మాపు అంటూ మభ్య పెడుతున్నాడని అన్నారు.ఈ విషయమై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బాధ్యతతో వ్యవహరించండి

## స్వయం సమృద్ధి సాధించండి

త్రిపురారం. ప్రభాతవార్త:



గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన గ్రామ పదాధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు తమ హక్కులు విధులు తెలుసుకోవడంతో పాటు బాధ్యతగా వ్యవహరించి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అదనపు పథక సంచాలకులు శ్రవణ్ కుమార్ అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో గ్రామ సంఘాల నూతన పదాధికారుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించే కీలకమైన ఆఫీస్ బేరర్లలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సంఘాల నిర్వాహ ణ, చెక్ పవర్ వినియోగం, బాధ్యతలపై అవగాహన కల్పించారు. శిక్షణ సమయంలో తాము తెలుసుకున్న పలు విషయాలను స్వయం సహాయక సంఘాల స్వయం సమృద్ధికి, స్వయం ఉపాధి జీవనోపాదుల పెంపుకు ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సిఐఎఫ్ రుణాలను పొందటం, తిరిగి చెల్లించడం తో పాటు గ్రామ సంఘాల సంఘాల బాధ్యతలో అమ్మ ఆదర్శ పాఠశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడం, సౌర శక్తి ప్లాంట్, రుణ, ప్రమాద బీమా తదితరపలు అం శములపై మండలంలోని 54 గ్రామ సంఘాలు, 162 వివో ఓ బి ల వారికి శిక్షకులు ఎం. తిరుమల, సుమతి అందించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. సమిష్టి నిర్ణయంతో సంఘ నిర్వహ ణ జరగాలన్నారు. ఈ సమావేశంలో డిపిఎం అరుణ్ కుమార్, ఏపీఎం అశోక్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు నాగమణి, పద్మ, సీసీలు దేవ్ సింగ్, హేమానాయక్, మురళి, గ్రామ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీ నియంత్రించండి

మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త:

పేదలకు ప్రభుత్వ విద్యను దరిచేరకుండా అసత్య ఆకర్షణ నీయమైన ప్రకటనలతో విద్యార్థులను తమ వైపు ఆకట్టుకొని అక్రమ ఫీజులు దండుకుంటున్న ప్రైవేటు పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహ క అధ్యక్షులు పగిడి జీ దయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితితో కలిసి జిల్లా విద్యాశాఖా ధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వాలు లేకుండా వాళ్ల ప్రవేటు పాఠశాలలో పుట్టగొడుగుల వెలిసినప్పటికీ స్థానిక మండల విద్యాధికారులు పట్టించుకోకుండా నిరక్ష ్యం వహిస్తున్నారని, దీంతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల ఆవరణలోనే పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టు తదితరములు అధిక ధరలను విక్రయిస్తున్నారన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి తరగతి వారీగా వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను పారదర్శకంగా నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు జలగల్లా పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయిత గోని జనార్దన్ గౌడ్, సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, లక్ష్మణ్ నాయక్, సైదులు గౌడ్, శ్రీనివాస్, నాగరాజు తదితరులున్నారు.






# ఎస్ ఐ నరేష్ కు పలువురి అభినందనలు

. త్రిపురారం. ప్రభాతవార్త:



త్రిపురారం మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన క్రైగూ రి నరేష్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం మండలం లోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు, పలువు రు తాజా మాజీ సర్పంచులు తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తనను కలిసిన పలువురికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ విధి నిర్వహణలో ప్రభుత్వం మార్గ దర్శకాల మేరకు పనిచేస్తా. శాంతి భద్రతల పరిరక్షణలో అందరి సహకారం అవసరమన్నారు." నిజం చెప్పండి న్యాయాన్ని పొందండి" అనే ప్రధాన ఎజెండా తో పోలీసుల గౌరవాన్ని ఇనుమడింపజేసేలా సామాజిక సేవా దృక్పథంతో పని చేస్తానన్నారు. అభినందించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, బారాస నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పామోజు వెంకటాచారి, కొసిరెడ్డి నరేష్, చిమట మట్టయ్య, వేణు, నర్సింగ్ యాదగిరి, రవి నాయక్, కిషన్ నాయక్, రఘునాయక్, చింతకాయల యాదయ్య తదితరులున్నారు.

# డ్రా పద్ధతిలో ఎంపికైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించండి.

మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త:

మిర్యాలగూడ పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా పద్ధతిలో ఎంపికైన లబ్ధిదారులకు అందించాలని మానవ హక్కుల పరిరక్షణ సంక్షేమ అవగాహన సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నాజర్ అలీమీర్జా, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్, జిల్లా అధ్యక్షులు ఐలా వెంకన్న గౌడ్ లు కోరారు. సోమవారం ఈ మేరకు జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు సొంతింటి కల సా కారం చేసే దిశలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన 566 ఇండ్లకు ప్రభుత్వ అధికారుల సమక్షంలో పారదర్శకంగా డ్రా పద్ధతులు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇండ్ల నిర్మాణం పూర్తయి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎంపికైన లబ్ధిదారులకు వాటిని అప్పగించడంలో అధికారులు తాత్సార్యం చేస్తున్నారని దీనిపై పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయాలలో పలుమార్లు అర్జీ పెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు వాటిని అప్పగించ లేదన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గతంలో అధికారుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఎంపికైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే ప్రక్రియ త్వరలో పూర్తి అవుతుందని, దానికి కావలసిన కొన్ని మౌలిక వసతుల కల్పన ఆలస్యమైనందున అప్పగింత ప్రక్రియలో జాప్యం జరుగుతుందని త్వరలోనే స్థానిక శాసనసభ్యులు, సబ్ కలెక్టర్ తో మాట్లాడి అసంపూర్తి పనులను పూర్తి చేయడం తోపాటు వెంటనే లబ్ధిదారులకు వాటిని అందించే చర్యలు చేపడతామన్నారు. వారి వెంట నియోజకవర్గం అధ్యక్షులు బుర్హాన్ ఖాన్, లబ్ధిదారులు కౌసల్య,సాదిక్,మనోహర్, ఖాదర్, లల్లు,సరిత, ఆస్మా, అయేషా తదితరులున్నారు.



# టెండర్లు పూర్తయిన ప్రారంభం కాని పనులు

## - టెండర్లకే సంవత్సరాలు... నిర్మాణానికి ఎన్ని ఏళ్లో -అద్వాన స్థితిలో రహదారులు

*నేరేడుచర్ల జూన్ 23 ప్రభాత వార్త*

మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూరు కాగా టెండర్లు పూర్తయిన నిర్మాణపు పనులు ప్రారంభం కాకపోవడంతో గుంతల మాయమై అద్వాన స్థితికి చేరిన రహదారులతో ప్రజలు సతమతమ



వుతున్నారు, ఈ పనులు ప్రారంభమై నిర్మాణం పూర్తయితే ప్రధాన సమస్యలు దాదాపు పరిష్కారం మై ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని భావించగా టెండర్లు పూర్తి అవడానికి సంవత్సరం గడిచిపోగా ఇంకా నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో పనులు పూర్తవడానికి ఎన్ని సంవత్సరాలు పడతాయో సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, 15 కోట్ల రూపాయలతో స్థానిక మిర్యాలగూడ రోడ్డు నుండి శివాలయం గుండా జానపాడు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం, జాన్ పహాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రహదారి నిర్మాణం, ఆర్3కాల్వ నుండి శిశు మందిర్ బైపాస్ రోడ్డు నిర్మాణం, మిర్యాలగూడ రోడ్డు నుండి ఎన్టీఆర్ కాలనీకి సిసి రోడ్డు నిర్మాణం, గ్రంథాలయ నూతన భవన నిర్మాణం,



టౌన్ హాలు విస్తరణ. డంపింగ్ యార్డ్ లో అభివృద్ధి పనులు చేపట్టాలని నాలుగుసార్లు టెండర్లు పిలువగా గుత్తి దారులు ముందుకు రాకపోవడంతో ఐదవ సారి టెండర్ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో శివాలయం బైపాస్ రోడ్డు అడుగడుగున గుంతలమయంతో నిండి చిన్న వర్షం వచ్చినా బురదమయం కావడంతో పాదచారులు ద్విచక్ర వాహన చోదకులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రహదారి పరిసర ప్రాంత ప్రజలకు ప్రధాన రహదారి కావడం రహదారి మొత్తం అద్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు ప్రయాణించలేకపోతున్నారు, రోగులు సైతం ఆసుపత్రికి వెళ్లడానికి నానా అవస్థలకు గురవుతున్నారు, సుమారు 40 సంవత్సరాల క్రితం దాతల సహకారంతో నిర్మించిన గ్రంథాలయం రహదారికి సమానంగా లేకపోవడం తో చిన్న వర్షం వచ్చినా భవనం చుట్టూ వర్షం నీటితో నిండి ఉంటుంది. ప్రస్తుత పాఠకులకు సరిపోను లేకపోవడం అరకొర వసతులతో ఉండడంతో నిరుద్యోగులు పాఠకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, ఎన్ టి ఆర్ కాలనీవాసులు ఆర్ 3 కాల్వ వెంట ఉన్న గుంతలమయమైన రహదారి గుండానే వెళ్లాల్సి వస్తుంది, శిశు మందిర్ బైపాస్ రోడ్డు కూడా దీనావస్థితిలో ఉండడంతో పరిసర ప్రాంత ప్రజలు ప్రయాణించలేకపోతున్నారు, మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలు మంజూరై అభివృద్ధి పనులు చేపడతారని దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమై వసతులు సమకూరుతాయని



భావించిన ప్రజలకు పనులు ప్రారంభం కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు, శాసన సభ్యులు రాష్ట్ర మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన పూర్తి చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు

**. టెండర్లు పూర్తయ్యాయి పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నాం..ఎ ఈ స్వాతి**

పలు అభివృద్ధి పనులకు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి 15 కోట్ల పనులకు టెండర్లు పూర్తయినట్లు పనుల ప్రారంభానికి గుత్తేదారు ను వత్తిడి తెస్తున్నట్లు మున్సిపల్ ఏఈ స్వాతి తెలిపారు. ఈ పనులకు నాలుగు సార్లు టెండర్లు పిలిచిన గుత్తేదారులు ముందుకు రాలేదని ఐదవ సారి టెండర్లు పూర్తయినట్లు పేర్కొన్నారు, పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు

# నాటుతాం... నరుకుతాం.. అంతా మా ఇష్టం

**- హరితహారంలో నాటిన చెట్ల నరికివేత**

**- నాటేటపుడు జాగ్రత్తలు లేకుండా వృక్షాలను నరికి వేయడం పట్ల నిరసన**

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో, పట్టణాలలో భారీ స్థాయిలో హరితహారం కింద మొక ్కలునాటి పచ్చదనాన్ని పెంచి మొక్క లు వృక్షాలుగా మారిన తరా ్వత రోడ్లకు, విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తునా ్నయని అనేక చోట్ల ఏపుగా పెరిగిన కానుగ, ఇతర చెట్లను పెద్ద ఎత్తున నరికి వేస్తున్నారు. కొంత మంది మున్సిపల్, పంచాయితీ అధికారులు మొక ్కలు నాటేటపుడు జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టం వచ్చిన విధంగా మొక్కలను ఎక్కడపడితే అక ్కడ నాటడం వల్ల కొన్ని స ంవత్సరాల తర్వాత అవి ఏపుగా పెరిగి వృక్షాలుగా మారి విద్యుత్, టెలిఫోన్ తీగలకు





అడ్డుగా వస్తున్నాయని, రహదారి అడ్డంగా ఉన్నాయని ఇష్టం వ చ్చినట్లుగా తిరిగి వాటిని నరికివేయడం పట్ల గ్రామాలలో, పట్టణాలలో నిరసన వ్యక్తమవుతుంది. అధికారులు మంచి లక్ష్యంతో ప్రభుత్వం హరితహారం కింద మొక్క లు నాటాలని నిర్దేశిస్తే అనువైన ప్రాంతాలను చూసి నాటి ఎవరికీ ఎటువంటి ఇబ ్బంది లేకుండా చూడాల్సింది పోయి తమకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయడమే ల క్ష్యంగా కొంత మంది అధికారులు చేసిన ముందు చూపులేని పనుల వల్ల సంవత ్సరాల క్రిందట మొక్కలుగా ఉండి ఇపుడు చెట్లుగా మారి చల్లని గాలి, నీడనిచ్చే చె ట్లను పాఠశాలల్లో, కార్యాలయాలల్లో గదులకు, దారికి అడ్డుగా ఉన్నాయని విద్యుత్ తీగలకు అడ్డుగా ఉండి సరఫరాకు ఇబ ్బంది కలిగిస్తున్నాయని, పచ్చని చెట్లను నరికి నామరూపాలు లేకుండా చేస్తున్న పరిస్థితి, నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీలతోపాటు పంచాయితీరాజ్ రహదారులు, కార్యాయాల్లో నాటిన చెట్లన్నీ పూర్తిగా నేలమట్టం చేయడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. అధికారులు మొక్కలు నాటేటపుడు జాగ్రత్తలు పాటిస్తే ఈ పరిస్థితి దాపురిం చదు కదా అని స్థానికులు, మేధావులు, గ్రామీణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మొక్కలు నాటేటపుడు జాగ్రత్త పడాలని, పచ్చదనం, పరిశుభ్రతకు కృషి చేయాలని వారు కోరుతున్నారు.

# పాటించని వ్యవసాయ అధికారులు

## వ్యవసాయ కార్యాలయం ముందు రైతుల ఆందోళన

*మఠంపల్లి జూన్ 23 ప్రభాతవార్త.*

ఉదయం 11:30 గంటల సమయం అయిన వ్యవసాయ కార్యాలయానికి అధికారులు రాకపోవడంతో అసహనానికి గురైన రైతులు వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయం తాళం పగలగొట్టిన సంఘటన మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. వ్యవసాయ పనుల నిమిత్తం వివిధ గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఉదయం తొమ్మిది గంటల నుండి కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నా కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈవోలు గాని ఏవో కానీ అటెండర్ కానీ ఆఫీస్ తాళాలు తీయకపోవడంతో తీవ్ర ఆగ్రహం చెందిన రైతులు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయం తాళాలు పగలగొట్టారు. రైతులు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ కావడంతో మట్టి నమూనాల సేకరణ విత్తనాలు రైతుబంధు వివరాలు తెలుసుకు నేందుకు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్క అధికారి రాకపోగా కనీసం రైతులను పట్టించుకోవడంలేదని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. వ్యవసాయ అధికారిని వివరణ కోరగా వ్యవసాయ కార్యాలయం తాళంచెవి పోవడంతో అప్పటివరకు తాళం తీయలేదని, సిబ్బందే రైతులతో కార్యాలయం తాళం పగల గొట్టించారని చెప్పారు




## మురుగు కాలువల పరిశుభ్రత

*నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ లోని 7వ వార్డులో100 ప్రణాళికలో భాగంగా 22 రోజు సోమవారం మురుగు కాల్వలలో పూడిక తీసి వీధులను పరిశుభ్రం చేశారు, వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు లు సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## మాదక నద్రవ్యాల నివారణ దినోత్సవం

*నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త*



పులగంబండ తండ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మాదకద్రవ్యాలనివారణా దినోత్సవాన్ని నిర్వహిం చారు, ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో మొక్కలు నాటి సేవ్ నోటు డ్రగ్ టాగును జత చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ ఉపాధ్యాయుడు వరప్రసాద్ అంగన్వాడీ టీచర్ సైదమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ శ్రీ పాల్గొన్నారు

## ఘనంగా శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి

*నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త*



జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రకాష్ ముఖర్జి వర్ధంతిని నేరేడుచర్ల లోఘనంగా నిర్వహించారు, శ్యాం ప్రకాష్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాష్ట్ర బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు మాట్లాడుతు శ్యాం ప్రకాష్ ముఖర్జి అఖండ భరత్ కోసం కృషి చేశారని ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు చట్టాలు, రెండు జాతీయ జండాలు ఉండరాదని కాశ్మీర్ విషయంలో ఆర్టికల్ 370 ని రద్దు చేసి పూర్తిగా భారత దేశంలో విలీనం చేయాలని పోరాడి ప్రాణ త్యాగం చేశారని ఆయనత్యాగ ఫలితంగా ప్రధాని మోడీ ఆర్టికల్ 370 ని రద్దు చేసి కశ్మీర్ అభివృద్ధి కి అడ్డంకులు తొలగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంకలమద్ది. సత్యనారా యణ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య. జూలూరు అశోక్. ఎడ్ల నాగమణి. యడవెల్లి సైదిరెడ్డి, సతీష్, సైదులు, శ్రీరాములు పాల్గొన్నారు

## నేరేడుచర్ల ను నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

*. నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త*

అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గం పునర్విభజన లో నేరేడుచర్ల కేంద్రంగా నూతన నియోజకవర్గం ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకోరారు నేరేడుచర్ల అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడితే ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ ఎమ్మెల్యే లేకపోవడం వల్ల ప్రజలకు కొంత అన్యాయం జరుగుతుందని ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు గెలిచినా స్థానికంగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఇప్పటిదాకా మిర్యాలగూడ, హుజూర్ నగర్ ప్రాంతాలకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఉండటంవల్ల నేరేడుచర్లకు అన్యాయం జరుగుతుందని అన్నారు, ఈ సమావేశానికి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్షి ౖ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, మహిళా సమాఖ్య నాయకురాలు దివ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పదవ శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహాయజ్ఞం

*రాజపేట, జూన్ 23 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ కుసుమ హరనాథ బాబా ఆశ్రమంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హరే రామ హరే కృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో పదవ శ్రీమద్ భగవద్గీత జ్ఞాన మహా యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు చెడదీపు కృష్ణ పంతులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మహా యజ్ఞంలో భగవద్గీతలోని 18 అధ్యాయాలలోని ప్రతి శ్లోకానికి "ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా" అనే పవిత్ర మంత్రంతో హోమం నిర్వహించడం విశేషం. యజ్ఞం పూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ఘట్కేసర్ ఆత్మబోధ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరులు హాజరై, భగవద్గీత లోని మొదటి అధ్యాయంలోని "ధర్మక్షేత్రం" అనే పదాన్ని విశ్లేషిస్తూ, ఆ ప్రదేశ విశిష్టత, అర్జునునిలో కలిగిన మానసిక మార్పు, శ్రీకృష్ణుడు అందించిన బోధల ప్రాముఖ్యతను సునిశితంగా వివరించారు. ఈ యజ్ఞానికి యజ్ఞకర్తలుగా చెడదీపు తులసి శ్రీనివాస్, రేబెల్లి రజిని సత్యనారాయణ, గడ్డం సంగీత గణేష్ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం తులసి శ్రీనివాస్ సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ పుణ్యకార్యంలో భక్త బృందం అధ్యక్షులు శ్రీ చెడదీపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భోగ వసంత, కార్యదర్శి భోగ నిర్మల, కోశాధికారి చెడిదీపు శ్రావణి, ట్రస్ట్ అధ్యక్షులు భోగ రాములు పాల్గొన్నారు. అలాగే బృంద సభ్యులు చెడిదీపు సిద్దు, కవిత, అంబాబాయ్, కుసుమ జయమ్మ, చిన్నం బాగ్య, నెమిల అంజమ్మ, పెంట విజయ, వీరమని, జెల్ల ఊర్మిళ, సింగిరెడ్డి సుమతి, గుజ్జ భాగ్య, బొమ్మిడి లలిత, కాముని విజయ, వెంగల్దాస్ రామచంద్రం, కాసుల దిలీప్ తదితరులు పాల్గొని యజ్ఞాన్ని విజయవంతం చేశారు.

# సిట్టింగ్ రూములుగా మారిన దాబాలు, హోటళ్లు

## తెలిసి కూడా తెలియనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శా ఖ

*రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త*

ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రాజపేట మండలంలో హోటల్లు, దాబాలు సెట్టింగ్ రూములు గా మారిపోయాయి. ఈ విషయం తెలిసినప్పటికీ, చూసినప్పటికీ ఆలేరు ఎక్సైజ్ అధికారులు చూడనట్టుగా, తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వారి అక్రమ దందాకు అడ్డు, అదుపు లేకుండా పోయింది. దీంతో గ్రామ గ్రామాన పేరుకే హోటల్లు కొనసాగేది పర్మిట్ రూములను తలపిస్తున్నాయి. కొన్ని హోటల్లు, దాబాలు కేవలం సిట్టింగ్ కోసం మందు విక్రయించేందుకు మాత్రమే కొనసాగిస్తున్నారు. వారి నుండి మామూలు తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. 24 గంటలు అందుబాటులో మద్యం ఉండడంతో సిట్టింగు కొనసాగుతున్న హోటల్లు, దాబాల్లో ప్రాంతాలలో గొడవలు జరుగుతూనే వున్నాయి. ఆ ఏరియాలలో మహిళలు తిరగలేని పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు. ముఖ్యంగా పొట్టిమర్రి కూడలి వద్ద ఏది పర్మిట్ రూమో, ఏది దాబానో తెలియకుండా యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. పరిస్థితిని చూసిన ప్రతి ఒక్కరు ఎక్సైజ్ అధికారులు లంచవతారమెత్తినట్లు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమసిటింగులపై కొరడ జులిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ రాజకీయవేత్త

*ఆలేరు జూన్ 23 ప్రభాతవార్త*

భారతీయ జన సంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ రాజకీయవేత్త అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అని అన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా సోమవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కు చెందిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ కి స్వయం ప్రతిపత్తి కోసం తీసుకొచ్చిన 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గం నుండి ఆయన బయటికి వచ్చాడన్నారు. ఏక్ దేశ్ మే ,దో నిషాన్ ,ధో ప్రధాన్ , దో విధాన్ , నహి చెలేగా అనే నినాదంతో 1952లో జన సంఘ్ పార్టీని స్థాపించి న వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. 1953 మే 11న 370 ఆర్టికల్ రద్దు చేయాలని జమ్ము కాశ్మీర్ కు నిరసన తెలుపడానికి వెళ్లిన ఆయనను పోలీసుల రెస్ట్ చేసి జైల్లో వేశారు. జూన్ 23న ఆయన జైల్లోనే అనుమానస్పదంగా మృతి చెందాడు. మృతికి గల కారణాలు ఇప్పటివరకు తెలియని ఆయన అన్నారు. బెంగాల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు నిర్వహించారు అన్నారు. అఖండ భారత దేశమే ఆయన కల అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో మొక్కలు



నాటారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, మండల ఉపాధ్యక్షుడు మాస పేట రాజు, మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల కార్యదర్శి అంకం శ్రీనివాస్, తెరాల నరసింహులు, బూత్ అధ్యక్షులు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి

*తుర్కపల్లి ,జూన్ 23 ప్రభాతవార్త*

జన సంగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ భారత్ లో



అంతర్భాగం అని నినదించిన వ్యక్తి అని, ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దు బిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, భానోత్ శత్రు నాయక్, కందుకూరి చెల్మయ్య, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, భానోత్ శంకర్ నాయక్, మేకల పాండు యాదవ్, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను , కందుకూరి వేణు, కనుగంటి భాను, నాగపురి యాదగిరి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి, జూన్ 23 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం కొండాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనె జహంగీర్ బావ శ్రీపతి వెంకట స్వామి మరణించడంతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, మహిళా విభాగము మండల అధ్యక్షురాలు గోనె శోభ, గ్రామస్తులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## సహాయ కార్యదర్శిగా రెండోసారి హేమలత

*రాజపేట, జూన్ 23 ప్రభాతవార్త*



రాజపేట మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శిగా కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ హేమలత రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన, ప్రోత్సహించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, ఇతర నాయకులకు, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, సిపిఐ కార్యకర్తలు నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. పార్టీని అభివృద్ధి చేస్తూ, పార్టీ లక్ష్యాలను ముందుకు నడిపిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ నిరంతరం కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పూర్వ విద్యార్థులు సమ్మేళనం



*రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త*

రాజాపేట మండలం లోని బేగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 199091 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత కలుసుకొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన జెల్లా భాగ్యలక్ష్మి, పులిగిల్ల శిరీష, శోభ, రజిని, ప్యాట మల్లేష్ గౌడ్ భోగ దివాకర్, నీల నర్సింలు సత్తిరెడ్డి , వీరయ్య సత్తయ్య ,గంధమల్ల తాజా మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, అప్పటి ఉపాధ్యాయులు పాండురంగం, చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు బెంచీల బహుకరణ

*రాజపేట జూన్ 23 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నమిళ ప్రాథమిక పాఠశాలకు సోమవారం 1980 87 వరకు బ్యాచ్ విద్యార్థులు బెంచీలను బహుకరించారు. విద్యార్థులు సంకల్పంతో సమయాన్ని ఆయుధంగా చేసుకొని ఉన్నత శిఖరాల వైపు అధిరోహించాలని అనురాగ్ కాలేజీ ప్రిన్సిపల్ అన్నారు. 1980 87 బ్యాచి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించిన విధంగా 30 వేల రూపాయల విలువ విలువ గల పది బెంచీలను నమిల మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాల కోసం తాను సంఘటితంగా అంచలవారిగా సమస్యలు తీర్చుటకు బాధ్యత తీసుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో చిట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపండు రాజు, జీడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రోడ్ల మహేందర్రెడ్డి, మీరుగోజు మల్లేశం, మేకల వెంకటరాజు, కొత్త దేవేందర్ రెడ్డి, వేముల బిక్షపతి, ప్రభాకర్ రెడ్డి, వరిమడ్ల శంకర్, భాగ్యలక్ష్మి, మంజుల, సుభద్రలు పాల్గొన్నారు.

## బియ్యం అందచేసిన ప్రజా సేవ సమితి

*రాజాపేట, జూన్ 23 ప్రభాతవార్త*

మండలం లోని చల్లూరు గ్రామం లో ఇటీవల చనిపోయిన కోట ఎల్లమ్మ కుటుంబాన్ని ప్రజా సేవ సమితి సభ్యులు పరామర్శించారు.. సేవా

# బాధితులకు భరోసా కల్పించాలి

### ఆధునిక పోలీసింగ్ నిర్వర్తించాలి

### ప్రతి ఫిర్యాదు అంతర్జాలంలో నమోదు చేయాలి

### ప్రజలకు గౌరవం ఇస్తూ గర్వంగా పని చేయాలి

*సూర్యాపేట జూన్ 23 ప్రభాతవార్త:*

పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు స్టేషన్ రిసెప్షన్ సెంటర్, ఫిర్యాదుల నిర్వహణ సిబ్బందికి, పోలీస్ స్టేషన్ నిర్వహణ సెక్షన్ ఇంచార్జ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అధనపు ఎస్పీ రవిందర్ కలిసి ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి వీధుల నిర్వహణపై సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పోలీస్ యూనిఫాం కు ప్రత్యేకత ఉన్నది, పోలీస్ యూనిఫాం ధరించిన వారిని ప్రజలు గమనిస్తారు, సిబ్బంది క్రమశిక్షణ తో ఉండి ప్రజలను, పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులను, పిర్యాదుదారులను గౌరవిస్తూ గర్వంగా పని చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పని చేస్తూ ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తేనే సమాజంలో పోలీసు శాఖపై నమ్మకం పెరుగుతుంది, ఆ దిశగా సిబ్బంది టీం వర్క్ చేయాలని అన్నారు. పోలీసు విధుల్లో అత్యంత ప్రధానమైనది పోలీస్ స్టేషన్ రిసెప్షన్ విధులు, ఫిర్యాదుల నిర్వహణ అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా విధిధర్మంతో వారికి కావలసిన సహాయాన్ని అందించాలి వారితో



మర్యాదగా ప్రవర్తించాలి అన్నారు. ప్రతి ఫిర్యాదును పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ నందు నమోదు చేసి రశీదు ఇవ్వాలి అని ఆదేశించారు. పోలీసు విదులు, ప్రవర్తన, పోలీసు సేవలపై ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ వస్తుంది అన్నారు. పిర్యాధులపై వేగంగా పని చేయాలి, ప్రాథమిక దర్యాప్తు త్వరగా చేసి బాదితులకు భరోసా కల్పించాలి అన్నారు. సెక్షన్ ఇంచార్జ్ బాధ్యతగా వ్యవహరిస్తూ స్టేషన్ ను సమర్థవంతంగా నిర్వర్తించాలి, ఎలాంటి విభేదం చూపకుండా సిబ్బందికి విధులు కేటాయించాలి, పోలీసు సిబ్బందికి, స్టేషన్ అధికారికి సమన్వయం చేయాలి అన్నారు. సిబ్బంది విధులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. రిసెప్షన్ నందు మహిళా పోలీసు సిబ్బందిని నియమించి బలోపేతం చేశాం, ప్రజలు పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవిందర్ రెడ్డి, డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబూ, ఐటీ కోర్ ర్ స్ ఐ రాజశేఖర్, రిషప్షన్ పని విభాగం కొ ఆర్డినేటర్ యస్ ఐ మహిశ్వర్, టెక్నికల్ టీం సిబ్బంది, డి సి ఆర్ బి సిబ్బంది, మహిళా సిబ్బంది ఉన్నారు.

## పంద్రాగస్ట్ నాటికి భూ సమస్య లు పరిష్కారం



*.సూర్యాపేట జూన్ 23 ప్రభాతవార్త:*

పంద్రాగస్ట్ నాటికి జిల్లాలో రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భూ భారతి అవగాహన సదస్సులో అలాగే రెవిన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీల పరిష్కరణకు రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని గ్రామాలలో అధికారులే ప్రజల వద్దకి వెళ్ళి 44,741 అర్జీలు స్వీకరించి విజయవంతం చేసినందుకు రెవిన్యూ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఆ అర్జీలను మిస్సింగ్ సర్వే నెంబర్, డి ఎస్ పెండింగ్, విస్తీర్ణం సవరణ, పౌతి అమలు, భూమి స్వభావం లాంటి వాటిపై వచ్చినవి విడివిడిగా అర్జీలను వేరు చేయాలని తెలిపారు. ఏమైనా వాదనలు వినాలనుకంటే అక్కడికడే పరిష్కరించు కోవాలని సూచించారు. ఒకే రకంగా జిల్లా వ్యాప్తంగా చెక్ మెమో తయారు చేసి అన్ని రికార్డ్ లను జతపర్చి అధికారులు అందరు సంతకం చేయాలని తెలిపారు, గతంలో అర్జిలు తిరస్కరణకి గురైతే మరల అవే వస్తే మరల తిరస్కరణ చేయకుడదని పూర్తి సమాచారం పరిశీలించిన తర్వాతనే పరిష్కరించాలని అలాగే ఒక సర్వే నెంబర్ మీద కోర్ట్ కేసు ఉంటే అదే రైతుకి చెందిన ఇంకో సర్వే నెంబర్ కుడా నిషేధిత జాబితాలో ఉంటుందని వాటిని జాగ్రత్తగా పరిష్కరించాలని తెలిపారుఫారం 6,7,8 లు సరైన పద్దతిలో పైలింగ్ చేసుకుంటూ పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ లు వేణు మాధవరావు, సూర్యనారాయణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టిడెంట్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చేయాల ని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు



చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో రూ.10,000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు తప్ప పదివేల రూపాయలు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా . 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్న వాటిలో పదుల సంఖ్యలో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అద్దె భవనాలకు బదులుగా ప్రభుత్వం నూతన సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో జలగం సత్యం గౌడ్, దేవత్ కిషన్ నాయక్, వెన్న శ్రీనివాస్ రెడ్డి, పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ గిరీశం, బానోతు జానీ నాయక్, సత్యనారాయణ రెడ్డి, నాగయ్య, రాపర్తి జానయ్య, పట్టేటీ కిరణ్, సారగండ్ల . కోటేష్, కోడి లింగయ్య, కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటండి మనసు నయం చేసుకొండి

### టూ టౌన్ సీఐ రామ నరసయ్య

*మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త*

డ్రగ్స్ రహిత సమాజం కోసం చెట్లు నాటండి మనసు నయం చేసుకొండి అన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నినాదం మేరకు సోమవారం మిర్యాలగూడ టూ టౌన్ సీఐ రామనర్సయ్య ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. యువత డ్రగ్స్ గంజాయి మద్యం తదితర మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని సమాజ పర్యావరణ హితం కోసం విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు రాంబాబు. రాంబాబు. హరీష్ రెడ్డి. ఏఎస్ఐ మట్టయ్య. డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## డ్రగ్స్ నిర్మూలనపై కళాజాత ప్రదర్శన

*తుంగతుర్తి. జూన్ 23. ప్రభాతవార్త*



డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మత్తుతో జీవితం అంధకారం అవుతుందని ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నివారణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ మదకద్రవ్యాల నివారణకై ప్రతి ఒక్కం ా సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా దోహదపడాలని అన్నారు. ఈ డ్రగ్స్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ వద్దు రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ గారి ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. ఆట పాటల ద్వారా కళాజాత బృందం అవగాహన కల్పించారు.

## పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన

*సూర్యాపేట జూన్ 23 ప్రభాతవార్త:*



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## అభివృద్ధికి ఆర్థిక సాయం

*మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త*

పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధికి సూర్యాపేట పట్టణానికి చెందిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి సోమవారం రూ. 5వేలు ఆర్థిక సాయం అందించినట్లు వాకర్స్ కమిటీ ప్రదాన కార్యదర్శి కన్నీబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. ఆరోగ్య వంతమైన సమాజం నిర్మాణానికి హాస్పిటల్స్ కన్నా ఆహ్లాద కరమైన మైదానం ఎంతో అవసరం అన్నారు. గ్రౌండ్ అభివృద్ధికి వాకర్స్ కమిటీ చొరవ అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో అల్లుబెల్లి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ భవనంను ముట్టడించిన గొల్ల కురుమలుగొల్ల

*భువనగిరి ,జూన్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో యాదవ (గొల్ల కురుమ) సామాజిక వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ భవనాన్ని ముట్టడించారు. సోమవారం గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రూపొందించిన 11 ప్రధాన డిమాండ్లతో మూగజీవాలతో తరలివెల్లి వినూతనమైన తరహాలో గాంధీభవన ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు . ఈ సందర్భంగా గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ,ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ లు మాట్లాడుతూ బీసీ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన గొల్ల కురుమలకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కకపోవడం దురదృష్టకరమన్నారు.గొల్ల కురుమలు గ్రామీణ తెలంగాణలో ప్రధాన వృత్తిగా మేకలు, గొర్రెల పెంపకంతో జీవనాధారం పొందుతున్నప్పటికీ, ప్రభుత్వం నుండి తగినంత గుర్తింపు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ జీవన విధానంలో ముఖ్య పాత్ర పోషిస్తూ ప్రజలకు పాలు, మాంసం, మేకలు, గొర్రెలు అందిస్తున్నారన్నారు.ఎన్ని ప్రభుత్వ పథకాలు ఉన్నా వీరి వృత్తి అభివృద్ధికి సరైన సదుపాయాలు కల్పించడం లేదన్నారు.. యాదవులను రాష్ట్ర మంత్రిమండలిలో ప్రాతినిధ్యం కల్పించి మంత్రిపదవులు ఇవ్వాలని,. ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని. గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,. ప్రభుత్వం ఉచితంగా మేత పొలాలు ఇవ్వాలని. శిక్షణ కేంద్రాల ద్వారా గొర్రెల పెంపకం, మార్కెటింగ్ మీద అవగాహన కల్పించాలని వారు



డిమాండ్ చేశారు.మేకలు, గొర్రెల కొనుగోలుకు తక్కువ వడ్డీ రుణాలను అందించాల,నిరు పేద యాదవులు ఆర్థిక భరోసా లేక బతుకు తెరువుకుఇబ్బందిపడుతున్నారన్నారు..తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో యాదవుల మార్కెట్లు, మాంస మార్కెట్లు ఏర్పాటు చేయాలని, ఇతర చేతివృత్తుల తరహాలో గొల్ల కురుమలకు సైతం 50 ఏళ్లకే పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల కాపరులు చనిపోతే ప్రమాద బీమా కింద పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని, చనిపోయిన గొర్రెల మేకలకు పరిహారం చెల్లించాల నే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుఅందజేశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు కురుమలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి తీసుకుపోయి పరిష్కరించేందుకు చొరవ చూపుతామన్నారు .రాష్ట్ర క్యాబినెట్ లో గొల్ల, కురుమలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా కృషి చేస్తామన్నారు.

# హక్కుల సాధనకు బంజారా సేవాసంఘ్ కృషి

*సూర్యాపేట టౌన్, జూన్ 23, ప్రభాతవార్త:సూర్యాపేట:*

సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన గిరిజన జాతి అభివృద్ధికి, గిరిజనుల హక్కుల సాధనకు ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ విశేష కృషి చేస్తు ందని ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. సోమవారం స్థానిక బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు నాగు నాయక్ ప్రమాణస్వీకార మహోత్సవంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిరక్ష ్యల్లి కారణంగా గిరిజన జాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. గిరిజన జాతి అంతా ఏకతాటిపై ఉంటూ మన హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని సమాజంలో ఉన్నతంగా జాతి ఎదిగేందుకు ఒకరికొకరు తోడ్పాటును అందించుకోవాలన్నారు. గిరిజన జాతికి ఎలాంటి సమస్యలు ఉన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ముందుండి పోరాడుతుందన్నారు. సూర్యాపేట జిల్లా నూతన కమిటీ గిరిజన జాతికి అండగా ఉంటూ ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ నూతన




జిల్లా అధ్యక్షుడు నాగు నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సీనియర్ నాయకులను కలుపుకొని బంజారాలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై పోరాటం చేస్తానన్నారు. అందరిని ఐక్యం చేసి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ బలపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోపి నాయక్, లచ్చు నాయక్, వివి నాయక్, అజయ్ నాయక్, కాల్ రాం నాయక్, హుస్సేన్ నాయక్, పాండు నాయక్, పులియా నాయక్, వెంకన్న నాయక్, సోమ్లా నాయక్, చత్రు నాయక్, అమృ నాయక్, రెడ్యా నాయక్, నాగు నాయక్, గుగులోతు వీరన్న నాయక్, మహేష్ నాయక్, హరిచంద్ర నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయ ప్రదం చేయాలని ఐఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో జరిగిన ఐఎన్‌టియుసి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారీ వరా ్గలకుఎర్రతివాచి పరిచి కార్మికులను, వారి చట్టాలను తుంగలో తొక్కుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి పనికి తగ్గ వేతనం అలాగే ఔట్ సోరి ్సంగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా



వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డినేతృత్వంలో అన్ని ట్రేడ్ యూనియన్లతో కలిపి చేసే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఉద్యోగి, కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, మండల అధ్యక్షుడుమేళ్లచెరువు ముక ్కంటి, పట్టణ అధ్యక్షుడు పాశం రామరా జు, ఐఎన్‌టియుసి నాయకులు చింతకాయల రాము, చలికంటి జానయ్య, కత్తుల రవీందర్, మద్దం నాగేందర్, పాలకూరి లాలుగౌడ్, చప్పిడి సావిత్రి, గడ ్డం వెంకటమ్మ, శ్రీనుయాదవ్, ఏదుల నర్సిం హారావు ,కె.ము స్తాఫా, శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్ధి ఒక మొక్కను నాటి పెంచాలి

*మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన మాదక ద్రవ్యాల నిర్మూలన, హరితహారం, విద్యా సదస్సు కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రద్దగా ఒక మొక ్కను నాటాలని, పెంచాలని కోరారు. క్రమశిక్షణగా, శ్రద్దగా చదువుకొని అధిక మార్కులు సాధించాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.



నేడు చేరిన విదా ్యర్ధులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నర్సి




## ఉపాధి పనులను పరిశీలించి న కేంద్ర బృందం.

*మిర్యాలగూడ. జూన్ 23 ప్రభాతవార్త:*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలోని పలు గ్రామాలలో నిర్మించిన నీటి సంరక్షణ పనులు, ఇంకుడు గుంతలను కేంద్ర జల సంఘం బృందం సోమవారం ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బృందనోడల్ అధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల పారదర్శక నిర్వహణ కొరకు మండలంలోని కొత్తగూడెం, ముల్కల కాలువ, రాయలపాలెం, ఆలగడప, అవంతిపురం, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ, చిల్లాపురం, టీక్యా తండా, శ్రీనివాస్ నగర్, జప్తి వీరప్ప గూడెం గ్రామాలలో చేపట్టిన ఆయా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. వారి వెంట సమూహ అదనపు పథ క సంచాలకులు( ఈజీఎస్) బాలకృష్ణ, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏపీవో కళావతి, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, బంటు మహేష్, జల్లా రామ్మోహన్, భద్రయ్య, సింగం వెంకటరమణ, గాయత్రి సాంకేతిక సహాయకులు పురుషోత్తం, రేణుక, రాజేశ్వరి, శ్రీనివాస్, ఆయా గ్రామాల క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి స్వాగత సత్కారం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో పాల్గొనేందుకు అమెరికా దేశం వెళ్లి తిరిగి స్వదేశానికి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని సోమవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, పార్టీ నాయకులు కలిసి పూలబొకే, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి గులాబి జెండా ఎగరటం ఖాయమన్నారు.త్వర లో రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని నేతలకు సూచించారు. అధికార పార్టీ అణిచివేతలో భాగంగా పెట్టే అక్రమ కేసులకు భయపడవద్దని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు చిలకరాజు అజయ్‌కుమార్, దొడ్డా నర్సిం హారావు, నగేష్‌రాథోడ్, పచ్చిపాల ఉపేందర్, కోలా శ్రీనివాస్‌గౌడ్, ములకలపల్లి రాంబాబు, గొబ్బి రాముతదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

భారతదేశంలో జనసంఘ్ పార్టీని స్థాపించి బిజెపి పార్టీ ఆవిర్భావానికి, దేశ ఐక్యతకు కృషి చేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బిజెపి పట్టణ అధ్య క్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్ ్జ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి బిజెపి నాయకులు ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జమ్ము కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఇవ్వడాన్ని వ్యతిరేకించి ఏక్ దేశ్‌మే దో విధాన్, దోప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా అంటూ కాశ్మీర్ వెళ్లి అక్రమ నిర్బంధంలో అసువులు బాసిన గొప్ప నాయకుడన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు ధేనుమకొండ రామరాజు, జనిగల శ్రీను, నాగేం ద్రచారి, గుండా గోపి, కనకయ్య తదితరులు పా ల్గొన్నారు.



# యాదగిరిగుట్ట పైన శివాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

## మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు

... భువనగిరి, జూన్ 23(ప్రభాతవార్త).

మాస శివరాత్రి పురస్కరించుకొని సోమవారం సాయంత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి క్షేత్రం కొండపైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తజనులు అధిక సంఖ్యలో మొక్కు పూజలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహామూర్తి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతః కాలంలో శ్రీ స్వామివారికి అభిషేక పూజలు, రుద్రాభిషేకం, రుద్ర హవనం, కల్యాణోత్సవం, సాయంకాలం సేవలు, ప్రదోషకాలంలో అభిషేక పూజలు జరగగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వయంభు అయిన రామలింగేశ్వర స్వామి వారి దర్శనం వల్ల కలిగే ఫలితాలను ఆలయ



అర్చకులు వివరించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారిని భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసే మొక్కులు చెల్లించుకున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ విడుదల

అడ్డగూడూరు, జూన్ 23 ప్రభాత వార్త

:డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ సోమవారం పట్టణ కేంద్రంలో ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు మందుల కిరణ్ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న చౌల్లరామారంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, వాగ్గేయకారుడు ఏపూరి సోమన్న హాజరవుతున్నట్లు తెలిపారు. ఆయన విగ్రహావిష్కరణకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బాకీ సుధీర్, తలపాక మహేష్, బోడ యాదగిరి, మందుల ప్రశాంత్, కడియం సంజీవ, మందుల గణేష్ , గజెల్లి రవి, రణధీర్, బాబు, నవీన్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్వో రామకృష్ణను పరామర్శించిన ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి

భువనగిరి, జూన్ 23, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీఆర్వో దుదుక రామకృష్ణను ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సోమవారం ఆయన నివాసంలో పరామర్శించారు.అనారోగ్యంతో యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతిలో ఉన్న రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అయోధ్య రెడ్డి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ సందర్శనలో అయోధ్య రెడ్డి వెంట ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు, జర్నలిజం రంగానికి చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు. వీరిలో:కందుల శ్రీనివాసరావుపెండెం శ్రీనివాస్ ,పి. నాగరాజు రెడ్డి,నీల కిరణ్,ఇంద్రసేనారెడ్డి,రాసాల నరసింహ యాదవ్తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దివస్ వేడుకలు

గుండాల, జూన్ 23:ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ నాయకుడు, దేశభక్తుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "శ్యామ్ ప్రసాద్ ఆశయాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకొని పార్టీను మరింత బలోపేతం చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంపాటి సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి నిమ్మల అవినాష్ రెడ్డి, నాయకులు లగ్గాని యాదగిరి, ఎలిమిటి ఎల్లయ్య, సహదేవ్, యాదగిరి, ప్రశాంత్, సిరిపురం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్యామ్ ప్రసాద్ గారి సేవలను స్మరించుకుని, ఆయన త్యాగాల్ని గుర్తు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు న్యాయ అవగాహన పై శిక్షణ

గుండాల, జూన్ 23, ప్రభాత వార్త



_ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం రామన్నపేట ఎంఎల్ఎస్‌సి ఆధ్వర్యంలో గుండాల మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో విద్యార్థులకు న్యాయ అవగాహన శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం, ఎండీ .మౌలానా లు పాల్గొని విద్యార్థినీలు , పాఠశాల సిబ్బందికి ఉచిత న్యాయ సేవలు, టోల్ ఫ్రీ నెంబర్లు, బాలల హక్కులపై అవగాహన కల్పించారు.న్యాయ సలహాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 ను వినియోగించుకోవచ్చని విద్యార్థులకు వివరించారు.అత్యవసర సేవల కొరకు 1098 (బాలల రక్షణ), 108 (వాహన సేవలు), 102 (ఆరోగ్య సేవలు), 181 (మహిళల సహాయ కేంద్రం), 100 (పోలీసు) వంటి నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు.డ్రాప్ ఔట్ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, బాలల హక్కులు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలలో పెరిగిపోతున్న సెల్‌ఫోన్ వాడకం పై హానికర ప్రభావాలపై స్పష్టమైన అవగాహనను అందించారు.అనంతరం మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతుల స్థితి పారా లీగల్ వాలంటీర్లు సమీక్షి ంచారు.ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో న్యాయ , సామాజిక అవగాహన పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, బాలల హక్కులను రక్షి ంచేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజా భాగస్వామ్యం అత్యవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

భువనగిరి రూరల్ జూన్ 23 ప్రభాతవార్త: డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా సోమవారం బీజేపి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ముందుచూపు వల్ల నేడు భారతదేశం రెండు ముక్కలు కాకుండా ఒకే దేశం ఒకే రాజ్యాంగంగా వెలుగొందు తోందని, జనసంగ్ స్థాపించి మొదటిసారి పోటీ చేయడంతో మూడు సీట్ల ద్వారా ప్రారంభమై నేడు దేశంలోని చాలా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో కొనసాగుతూ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మాయా దశరథ, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి. పట్నం కపిల్ , ఆకుతోట రామకృష్ణ, కొల్లోజు సతీష్, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, జీ



## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

తిరుమలగిరి జూన్ 23 ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ నాయకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం తిరుమలగిరి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో సోమవారం నాడు బిజెపి వ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జమ్మూ కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమని తన జీవితాన్ని త్యాగం చేసిన శ్యాం ప్రసాద ముఖర్జీ అన్నారు ఆయన ఆశయాలను సాధించడానికి భారతీయ పౌరులు అందరు కూడా కంకణం కట్టుకొని ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్ దయాల్ యాదగిరి ఆకుల వీరయ్య ఇమ్మడి వెంకటేశ్వర్లు మూల వెంకటరెడ్డి రూపాని వెంకన్న లకావత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టండి

తిరుమలగిరి జూన్ 23 ప్రభాతవార్త.

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా సోమవారం నాడు తిరుమలగిరి చౌరస్తా లో ప్రజలకు డ్రగ్స్ నివారణపై తిరుమలగిరి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పిల్లలు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోఏఎస్ఐ నికోలస్, కానిస్టేబుల్స్ నరేష్ నాయక్ , శివ కృష్ణా రెడ్డి , కలబంద ఇన్చార్జ్ ఎల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ నాగార్జున ఈశ్వర చారి గురులింగం పోలీస్ కళాకారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో చెట్టు నాటిన తాసిల్దార్

తిరుమలగిరి జూన్ 23 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ లో హరిత లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నషా ముక్త్ భారత



అభియాన్ లో అంతర్జాతీయ మాదకద్రవ్య దు ర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా అంటీ - డ్రగ్ ( ఫ్రీ డ్ర్ ) అవగాహన వారోత్సవాలు 2025 కార్యక్రమాలలో భాగం గా సోమవారం నాడు తిరుమలగిరి మండల తాసిల్దార్ బి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం విద్యార్థులు, యువత ,అధికారులతో నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. నీకు సమాజంలో మనిషికి ఒక ఆరు మొక్కల చొప్పున నాటాలని ఆయన సూచించారు ప్రతి ఒక్కరు 6 మొక్కలు నాటితే పరిహారం బాగుంటుందని చెప్పారు దాంతోపాటు యువత చెడు మార్గాన్ని అవలంబించకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ శాంతయ్య కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ బహుకరణ

తిరుమలగిరి జూన్ 23 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల పరిధిలోని జాలాల్ పురం గ్రామంలోని ప్రైమరీ స్కూల్ లో పిల్లల ఇబ్బంది దృష్ట్యా ఒక నెల క్రితం హెడ్ మాస్టర్ ఎచ్ డీ టీ.వి స్కూల్ కు అవసరం ఉంది కావాలని ముత్తినేని సత్యం ను అడగడం పిల్లల అవసరాల దృష్ట్యా యంఎస్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తినేని సత్యం ఆధ్వర్యంలో ఎచ్ డి టీవి ని మండల విద్యాధికారి ఐ శాంతయ్య తో కలిసి స్కూల్ కి సోమవారం నాడు అందించడం జరిగింది. అనంతరం స్కూల్ ఆవరణలో ఒక చెట్టు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెడ్ మాస్టర్ అశోక్ , ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మమత ,పంచాయితీ సెక్రటరీ రాధికా గ్రామపంచాయితీ సిబ్బంది నాగయ్య , అవిలయ్య మరియు అశోక్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జిదారులకి ఖచ్చితమైన సమాధానం తెలియజేయాలి

## కోర్ట్ ఆదేశాలు తప్పనిసరిగా అమలు పర్చాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్ 23 ప్రభాతవార్త:

ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించేటప్పుడు ఖచ్చితమైన సమాధానం ఆర్జిదారాలకి తెలియజేయాలనీ అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు కమటి శాఖల వారిగ పరిశీలించి పరిష్కరించాలని, ఈ కమిటిలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఎ పిడి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఆడిటింగ్ అధికార్లతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి ప్రతి శాఖ కి సంబందించి ప్రజా వాణి దరఖాస్తులను పరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలించాలని తెలిపారు. ధరఖాస్తులు ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులు వారి శాఖపరిధిలోని సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యాలయం లోని అధికారులకి విధుల విభజన గురించి తెలియజేయాలని అన్నారు.ఈ సంవత్సరం శాఖ పరంగా చేయపోయే కార్యాచరణ గత సంవత్సరం కంటే మెరుగ్గా,వేగవంతంగా ఉండేలా చూడాలని తెలిపారు.జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకా యుక్త, మానవ హక్కుల కమిషన్, ఎస్ సి, ఎస్ టి కమిషన్, స్థానిక కోర్ట్ కేసు లకి సంబందించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్ట్ ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని ప్రతి కార్యాలయంలో ఒక సీనియర్ అధికారిని కోర్ట్ కేసు లను చూసేందుకు నియమించుకోవాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 34, ఇరిగేషన్ 6, మున్సిపాలిటీ 2, డి పి ఓ 4, డి డబ్ల్యు ఓ 4 ఇతర శాఖలకు సంబందించినవి 49 మొత్తం 99 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి పి ఓ యాదగిరి, ఆడిటింగ్ అధికారి శ్యామ్ సుందర్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాయితీలను ఆయిల్ పామ్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి, జూన్ 23 ప్రభాతవార్త:



ఆయిల్ పామ్ పంటలను సేద్యం చేసి ప్రభుత్వం కల్పించే రాయితీ ప్రయోజనాలను రైతులు సద్వినం చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయ భువనగిరి మండలం నందనం గ్రామంలో డా. ఎ.శ్రీనివాస్ 23 ఎకరాల విస్తీర్ణం) పొలంలో 23 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటను ప్రస్తుతం వాణిజ్య పంటగా సాగు చేయడం జరుగుతుందని, పంట వేసిన 4 వ సంవత్సరం నుంచి ఆయిల్ పామ్ లో పంట చేతికి వస్తుందన్నారు. ఈ పంట సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటగా పెసర ,పత్తి, మిర్చి, బొప్పాయి ,వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకుని రైతులు ఆదాయం పొందవచ్చు న్నారు. ఈ పంట సాగుతో రైతుకు ఎకరాకు 1.5 నుంచి 2 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ,ఈ పంటను సాగు చేయడం ఎంతో లాభదాయకం అని అన్నారు.ఈ పంట సాగులో చీడపీడల సమస్య, కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదని, . ఎకరాకు 57 మొక్కల చొప్పున రాయితీపై 20/ రూపాయలకే రైతుకు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డ్రిప్పు పైపులకు కూడా రాయితీలు అందించడం జరుగుతుందని, ఎస్సి, ఎస్టిలకు 100 శాతం, బీసీలకు 90శాతం, ఓసీలకు 80 శాతం రాయితీతో డ్రిప్పు పైపులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. తోట నిర్వహణ యాజమాన్య ఖర్చుల కొరకు ,అంతర పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి రైతుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ , ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, ఎం .పి. డి.ఓ శ్రీనివాస్ , ఎడి ఏ వెంకటేశ్వర్లు , రైతులు, రైతు సమాఖ్య సభ్యులు విజయపాల్ రెడ్డి , ఉద్యాన అధికారులు మాధవి, స్నేహిత, కవిత, స్రవంతి, ఎం ఎ భువన గిరి,మల్లేష్ ఆయిల్ హెడ్ జిల్లా అధికారి,ఖాజా,ఏ ఇ ఓ ప్రసన్న, సిబ్బంది, పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం

భువనగిరి ,జూన్ 23 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 99 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు ల తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 54 వ్యవసాయ శాఖ 17, జిల్లా గ్రామీణ అభివృద్ధికి,6,జిల్లా పంచాయతీ శాఖ 5, సర్వే లాండ్స్ 4, జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 2,జిల్లా వైద్య ఆరోగ్య 2,ట్రాన్స్కో, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ, ఆర్ అండ్ బి , ఎంప్లాయిమెంట్ ఒక్కొకటి చొప్పున ఆర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం , సీజనల్ వ్యాధులు, ఎరువులు, భూ భారతి, ఆయిల్ పామ్ సాగు వంటి వాటి పై కలెక్టర్ సమీక్షి ంచారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించి, పంటలు వేసుకునేలా చూడాలన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన పనుల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త




మండలంలోని వెంకటరామాపురం గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం జరిగిన విద్యాభివృద్ధి, మాదక ద్రవ్యాల నిర్మూలన, పర్యావరణ పరిరక్ష ణ సదస్సులో గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి రాయితీలను,సౌకరా ్యలను, నాణ్యమైన విద్యను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన గురించి, మొక్కల పెంపకం గురించి వివరించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. నేడు చేరిన విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేశారు. ఈ కార్య క్రమా లలోప్రధానోపాధ్యాయులు ఉల్లంగుంటి రామకోటేశ్వరరావు,అనా ్జబత్తుల హనుమంతరావు,భూక్యా రూప్లానాయక్,భూక్యా జయంత్,కొమ్ము శ్రీను,పల్లె వెంకటేశ్వర్లుతోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకోవాలి

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన మాదక ద్రవ్యాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం అవగాహన సదస్సులో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ విద్యార్థులంతా దుర అలవాట్లకు లోనుకాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి, మొక్కల పెం పకం గురించి, విద్యాభివృద్ధి గురించి, క్రమశిక్షణ గురించి సుదీర్ఘంగా వివరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యా యులు వేనేపల్లి నర్సింహారావు,నాయిని నాగేశ్వరరావు,ఒరుగంటి వాసవి,ధరావత్ శృతి,అర్వపల్లితోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్య క్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పుణ్యాహవచనం, గణపతి ఆరాధన, స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ, వివిధ రకాల పూలతో అలంకరణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు కను ్నల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,చాగంరెడ్డి గోవిందరెడ్డి,సుంకరబోయిన చందర్‌రావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి,ఆంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో భ క్తులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత
## ...డిఎస్పీ భిక్షపతిరావు



**చింతపల్లి,23జూన్,ప్రభాతవార్త:**
మాదక ద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్యతగా తీసుకోవాలని యాంటీ నార్కోటిక్స్ డిఎస్పీ భిక్షపతిరావు అన్నారు. ఈ నెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్‌నగర్, కురుమేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడి యువత తమ మేధాశక్తిని వృధా చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడితే వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్‌గా ఎంచుకుంటోందని,, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతాయని అన్నారు. భవిష్యత్తు లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. మాదక ద్రవ్యాలు సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, అంతేకాకుండా సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పి సూచనలు పాటిస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని, మత్తు పదార్థాలకు బానిసై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వాటికిబానిసలైన యువత తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని వాపోయారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిపై దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ఆన్నారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలవినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవతుందని అన్నారు. తల్లిదండ్రులను ఆశలను వమ్ము చేస్తే కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలజోలికి పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి, ఎంఈవో అంజయ్య, విటినగర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ, కుర్మేడు హెడ్మాస్టర్ అనంతరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పురుషోత్తంపై ఫిర్యాదు
## .కలెక్టర్ ,డిఎంహెచ్‌వోకు వినతి





**గట్టుప్పల్,23జూన్,ప్రభాతవార్త:**
ఇటీవల గట్టుప్పల్ మండలానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం అవగాహనలేని వైద్యం కారణంగా మృతి చెందిన లగ్గోని శేఖర్ కుటుంబ సభ్యులు ,బాధితుడి భార్య లగ్గోని సంజుత సోమవారం కలెక్టర్ ,డిఎం వాచ్‌వోలకు వినతి పత్రం అందజేశారు. ఆర్ఎంపి పురుషోత్తంపై చర్యలు తీసుకోవాలని, తమకు జరిగిన అన్యాయం ఎవరికీ జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 2వ తేదీన ఛాతిలో నొప్పితో బాధపడుతున్న తన భర్తకు ఆర్ఎంపి గ్యాస్ సమస్యగా నిర్ధారించి టాబ్లెట్స్ రాసి ఇచ్చాడని ,అవి వేసుకున్న కొద్ది నిముషాల్లోనే తన భర్త ఆరోగ్యం క్షీణించి, మరణించాడని తెలిపారు. చౌటుప్పల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన డాక్టర్లు గంట క్రితమే మరణించాడని, హార్ట్ ఎటాక్‌గా నిర్ధారించారని తెలిపారు. కాగా అవగాహన లేకుండా ట్రీట్‌మెంట్ చేసిన ఆర్ఎంపిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన భర్త మరణించి 20 రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆవేధన వ్యక్తం చేశారు. తమ్మకు న్యాయం చేయాలని, ఆర్ఎంపిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు , తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనతో ఇంటి పెద్దను కోల్పోయి తాను, ఇద్దరు పిల్లలు అనాధలయినట్లు కన్నీటి పర్యంతం అయ్యారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బి.వి.ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి జూన్ 23 ప్రభాత వార్త:**
బి.వి.ఆర్ ఫౌండేషన్ పేరుతో యువనాయకుడు బుర్ర ప్రమోద్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు బుర్ర ప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల పరిధిలోని శాంతినగర్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన బ్యాగులు పంపిణీ కి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య, వ్యవసాయ, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా వేల కోట్ల రూపాయల నిధులను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిందన్నారు. నేడు కార్పొరేట్ ప్రైవేట్




పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యానందిస్తుందన్నారు. బి వి ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ ఊరు కోసం కోసం ఎంతో కొంత చేయాలని సూచించారు. అన్ని దానాలో కన్నా విద్యాదానం ఎంతో గొప్పది అన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక వారోత్సావాలలో భాగంగా పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చ ఁ ం ద ఁ ా ం ఁ ం వెంకటేశ్వర్లు, గునుకుల గోపాల్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, దేగ కొండయ్య, బాబు నాయక్, బుర్ర నర్సింహారెడ్డి, గుర్రం ఎ ా ం క ఁ ట ె ం డ ి , ఎ ా ం ఎ ఁ ట ి వెంకటేశ్వరరావు, రాఘవరెడ్డి, బద్దం భద్రా రెడ్డి, నాగుల్ మీరా, దస్తగిరి, బివిఆర్ ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల ఘర్షణ ఆకస్మిక సంఘటన

### యువకుల ఘర్షణ ఘటనలో 16 మందిపై కేసు నమోదు అరెస్ట్.
### శాంతిభద్రతలకు విఘాతం కలిస్తే చట్టపరమైన చర్యలు- సీఐ చరమందరాజు

**నేరేడుచర్ల, జూన్ 23 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డు లో వైన్స్ వద్ద ఆదివారం సాయంత్రం మద్యం మత్తులో యువకుల ఘర్షణ క్షణికావేశంతో కూడిన ఊహించని ఆకస్మిక సంఘటన అని దీనిని సామాజిక మాధ్యమంలో గ్యాంగ్ వార్ అని. రెండు వర్గాల. గ్రామాల వీరంగమని ఘర్షణ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారనిహుజూర్ నగర్ సిఐ చరమందరాజు పేర్కొన్నారు సోమవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం మత్తులో యువకుల మధ్య అకస్మీకంగా జరిగిన సంఘటనే తప్ప ఇతర కక్షలు కావని, సోషల్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం జరిగినట్లుగా గ్యాంగ్ వార్, రెండు వర్గాలు, రెండు గ్రామాల



మధ్య జరిగిన ఘర్షనలు కావని పేర్కొన్నారు. స్థానిక ఒక వర్గానికి చెందిన కుటుంభ సభ్యుల సంవత్సరికానికి కొంత మంది యువకులు గుమికూడగ అదే సమయంలో మద్యం సేవించి ఉన్న పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన యువకులు మీకు మద్యం తాపిస్తామని తెలపగా మీరు మాకు మద్యం తాపించేది ఏమిటని ఇరువర్గాల మధ్యన చిన్న సంభాషణ చిలికి చిలికి గాలీవానై ఘర్షణకు దారి తీసిందని వెల్లడించారు. ఈ ఘర్షణకు సంబంధించిన ఇరువర్గాలపైన రెండు కేసులలో మొత్తం 16మందిపై దోమ్మి కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అయితే కొంత మంది సామాజిక మద్యంలో ప్రచురితమైన విధంగా ఆవేశపూరితంగా జరిగిన ఘర్షణకాదని తెలిపారు. సామాజిక మధ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా తప్పుడు సందేశాలతో ఇతరులను ప్రభావితం చేసే విధంగా పోస్టులు చేసినట్లు అయితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు ఆటకం కలిగిస్తే రౌడీషీటర్ నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు, ఆయన వెంట ఎస్ఐ రవిందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గోవులను పూజిస్తే పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయి




### గోఆధారిత వ్యవసాయం శ్రేయస్కరం

**చింతపల్లి,23జూన్,ప్రభాతవార్త:**
భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రముఖ స్థానం ఉందని, గోవును హిందాఉవులు గోమాతగా పూజిస్తారని, తద్వారా పాడిపంటలు వృద్ధి చెంది దేశం సస్యశ్యామలం అవుతుందని ప్రకృతి వ్యవసాయ విధాన సాధన ప్రచారకులు విజయ్ రామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి సన్నిధి దేవాలయంలో రైతులకు గో ఆధారిత వ్యవసాయ విధానంపై అవగాహన సదస్సు సాయిసన్నిధి దేవాలయ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ్ రామ్ హాజరై వ్యవసాయ విధానం, వాననీటి సంరక్షణ, గోఆధారిత వ్యవసాయం చేద్దాం, భూమాతను, గోమాతను రక్షించుకుందాం అనే అంశంపై రైతులకు సాంప్రదాయ వ్యవసాయంపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలతల్లిని కాపాడి ప్రపంచానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించే దిశగా రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గోఆధారిత వ్యవసాయం ద్వారా గ్రామాల్లో గోవుల సంఖ్య



పెరుగుతుందని, నాణ్యమైన ఆహార ధాన్యాలు ప్రజలకు భవిష్యత్తుతరాలకు అందించే అవకాశం ఉంటుందన్నారు. గోవులను పూజించడంవల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. రసాయనాలు లేకుండా పండించిన పంటలు వినియోగించడంద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. జీవామృతం ఉపయోగించి నేలను సుసంపన్నం చేయాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రసాయన ఎరువులతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, రైతులు పండించే పంటలకు రసాయన ఎరువులు వాడకూడదని తెలిపారు. భావితరాలకు మంచి నేల, ఆరోగ్యం ఇవ్వాలన్నారు. భూమి, గాలి, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందిఆ పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదేక్రమంలో చీడపీడలను తట్టుకుని వేరు శాతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులు అధిక దిగుబడులకోసం ఎరువులు, క్రిమిసంహారక మందులను విచ్చలవిడిగా వాడుతుండటంతో నేల కలుషితం అవుతుందని అన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. అలాకాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడంవలత్ల భూమి సారవంతం అవుతుందని, దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో డా. జయచంద్ర మోహన్, యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ వకుమార్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు అధికారులు , రైతులు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు



**తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తాము విద్యనేర్చుకున్న పాఠశాలకు హితోదికంగా తమ వంతు కర్తవ్యంగా తెలుగు మీడియంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులకు రూ. 10 వేలు అందజేశారు. అలాగే నూతనంగా చేరిన ఆరవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ను అందజేశారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాల గోపాలపేట నందు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివిన విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, స్కేల్స్, రబ్బర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, కారేపల్లి ఎంపిఓ మల్లేల రవీంద్ర ప్రసాద్, పసుమర్తి నాగన్న, దొమ్మల శ్రీను, నున్నా శ్రీను, కూచిపూడి వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి భూ భారతి సమస్యలు పరిష్కారం: తహశీల్దార్



**తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త**

ఆగస్టు 15 నాటికి భూ భారతి గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ వి.సురేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం రైతులు దరఖాస్తులు తీసుకుని రాగా వాటినుద్దేశించి మాట్లాడుతూ ఇటీవల గ్రామసభల్లో ఆర్జీలు చేసుకున్న రైతులు అర్హులైతే 15 వరకు సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలున్నాయని, అదే సమస్యపై మరోసారి దరఖాస్తు అవసరం లేదని అన్నారు. రైతులు కూడా అప్పటి వరకు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్‌లను గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల నిరసన



**తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలోని విశ్రాంత ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపి తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇక నుండి వేతన సవరణ, డిఎల్ ఇవ్వమని పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడాన్ని నిరసిస్తూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం నుండి ప్రదర్శనగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం వరకు వచ్చి నిరసన తెలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ దగ్గుల రఘుపతిరెడ్డి, మండేపూడి లక్ష్మయ్య, బి. తిరుపతిరెడ్డి, కె. రామకృష్ణారావు, ఎం. అనసూర్య పాల్గొన్నారు.

## చల్లా కృష్ణయ్యకు నివాళులు

**తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చల్లా కృష్ణయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. సోమవారం దశదిన కర్మ కావడంతో మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులును పరామర్శించారు.

## మిర్చి వ్యాపారుల ధర్నా



**తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నరసింహారావు పేట కోల్డ్ స్టోరేజిల వద్ద బిజేపి ఆధ్వర్యంలో వ్యాపారులు ధర్నా నిర్వహించారు. మిర్చి కొనుగోళ్ళు కోల్డ్ స్టోరేజిల వద్దనే జరుగుతుండగా వ్యాపారులు మార్కెట్‌కు సెస్ చెల్లించకుండా అక్రమార్గంలో కొందరు మిర్చిను తరలిస్తుండగా రి కొందరు తక్కువ విలువ మార్కెట్‌కు చెల్లించడంతో మార్కెట్ ఆదాయంకు గండిపడుతుండగా మార్కెట్ కమిటి అధికారులు వైరా మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్ళు చేయాలని ఇటీవల ఒత్తిడి తీసుకురాగా కొందరు వ్యాపారులు వైరా కాకుండా తల్లాడలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం కొంత జాప్యం కాగా సోమవారం మిర్చి వ్యాపారులు పరోక్షంగా కోల్డ్ స్టోరేజి యాజమాన్యాలు మద్దతు తెలపగా ఆందోళన చేయడంతో మార్కెట్ సిబ్బంది అక్కడకు వచ్చి త్వరలోనే తల్లాడలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని అప్పటి వరకు కొనుగోళ్ళు జరుపుకోమని కోరడంతో ఆందోళన విరమించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**చింతపల్లి,23జూన్,ప్రభాతవార్త:**



జీవితంపై విరక్తిచెంది ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం నసర్లపల్లి గ్రామానికి చెందిన జింకల శివ(32) హైద్రాబాద్‌లో కారు డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం భార్య అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సంవత్సరంనుంచి ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతూ ,మానసికంగా కృంగిపోయి ఎవరితో మాట్లడకుండా ఉండేవాడు. ఈ క్రమంలో గ్రామానికి సమీపంలో ఓ వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అటుగా వెళ్లిన గ్రామస్తులు విషయం మృతుని బంధువులకు తెలియజేయడంతో, వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరురకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

## గ్రంథాలయానికి కుర్చీల బహుకరణ

**నర్మెట, జూన్ 23 ప్రభాతవార్త:**

నర్మెట మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు తనిఖీ నిమిత్తమై గత కొద్దిరోజుల క్రితం నర్మెట శాఖా గ్రంథాలయానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రీడింగ్ చైర్స్ ఆవశ్యకతను పలువురు పాఠకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా స్పందించిన ఆయన సొంత ఖర్చులతో ఐదు కుర్చీలను కొనుగోలు చేసి గ్రంథాలయానికి సోమవారం పంపించినట్లు శాఖ నిర్వాహకుడు బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎలగొండ సునీత, బైరోజు శ్యామల, ఉప్పు గల ఉపేందర్, జంగిటి అశ్విని, జంగిటి ప్రణవి ధన్యవాదాలు తెలిపారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**నర్మెట, జూన్ 23 ప్రభాతవార్త:**

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బిజెపి దాని అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు మాట్లాడుతూ సాంస్కృతిక ఆర్థిక జాతీయవాదమే పునాదిగా సనాతన ధర్మమే రక్షణ ధ్యేయంగా భారతీయ జన సంఘం స్థాపించిన మార్గదర్శి ఏ దేశమే ఏక్ విధానం ఏ ప్రధాని ఏక్ నిషాన్ మాత్రమే ఉండాలని తెలిపి దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధైర్యశాలి త్యాగశీలి ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ నరేష్, బొల్లం అవినాష్, బైక్ కానీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**చింతపల్లి,23జూన్,ప్రభాతవార్త:**



ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జులై 7నాటికి ఎమ్మార్పిఎస్ ఏర్పడి 27 వసంతాలు పూర్తి చేసుకుందని, ఇందులోభాగంగా మండల కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోవిదం నరేష్ మాదిగ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. మండలంలోని వివిద హోదాల్లో ఉన్నఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామశాఖ నాయకులు, అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు



**చింతపల్లి,23జూన్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క నిరేపేదలకు విడతలవారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని కిష్టరాయినిపల్లి మాజీ ఎంపిటిసి దొంతం కమలమ్మ వెంకట్‌నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కిష్టరాయినిపల్లి, నరసింహాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలను అందజేసి ,ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికీ అందేవిదంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఎంతో కృషి చేస్తున్నారని, విడతలవారిగా ప్రతిఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోగని వెంకటయ్య, బాడిగ యాదయ్య, దొంతం రంగారెడ్డి, గొడ్డటి రమేష్, నేరటి వెంకటయ్య, ఆవుల రమేష్, దొంతం శేఖర్‌రెడ్డి, నూకల వెంకటయ్య, అల్లంపల్లి శ్రవణ్ కుమార్, గొడ్డటి యాదయ్య, గొడ్డటి శ్రీను, పంకర్ల రమేష్, గొడ్డటి లక్ష్మయ్య, జిల్లా అభిరామ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చండూరు,23జూన్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ 10 వార్డుకు చెందిన మెందికర్ సోమవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు మృతుని పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, కోడి శ్రీనివాసులు, గంట సత్యం, మంచుకొండ సంజయ్, కృష్ణారెడ్డి, రావిరాల నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.